RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 31 ఆగస్ట్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:77

# మాగంటి గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థి దశ నుంచే గోపినాథ్ చురుకుగా ఉండేవారు

1983లో తెలుగుదేశం పార్టీలో గోపీనాథ్ తన రాజకీయ ప్రస్థానాన్ని గోపీనాథ్ ప్రారంభించారు.

1985 నుంచి 1992 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారు

1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా, 1988-93 లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పనిచేశారు.

గోపీ ఎన్టీఆర్ కు గొప్ప భక్తుడు.

సినీ రంగంలోనూ గోపీనాథ్ నిర్మాతగా రాణించారు సినిమా రంగంపై అభిమానంతో 'పాతబస్తీ'(1995), 'రవన్న'(2000), 'భద్రాద్రి రాముడు' (2004), 'నా స్టైలే వేరు' (2009) వంటి నాలుగు సినిమాలకు గోపీనాథ్ నిర్మాతగా వ్యవహరించారు.

మాగంటి గోపినాథ్ నాకు మంచి మిత్రుడు

రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడు

వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో ఆయన ఒకరు

ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటు

ఆయన అకాల మరణం ఆ కుటుంబానికి శోకాన్ని మిగిల్చింది

చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా

# సురవరం సుధాకర్ రెడ్డి గారు నమ్మిన సిద్ధాంతాన్ని వీడలేదు

వార్తా 2 లో

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

# అది పీసీ గోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ గోష్ కమిషన్.

## గన్ పార్క్ వద్ద మాట్లాడిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభం పైన భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన ప్రదర్శన

గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా బస్తాలతో నిరసన

యూరియా సంక్షేపానికి కారణం కాంగ్రెస్ పార్టీని అంటూ నినాదాలు

పండగపూట కూడా రైతన్నలను రోడ్ల పైన నిలబెట్టింది ఈ ప్రభుత్వము వరకు....గణపతి బప్పా మోరియా కావాలయ్యా యూరియా అంటే నినాదాలు

రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి అంటూ నినాదాలు

రైతన్నలకి యూరియా వెంటనే సరఫరా చేయాలంటూ నినాదాలు

రేవంత్ దోషం రైతన్నకు మోసం అంటూ నినినాదాలు

రాష్ట్ర ప్రభుత్వం కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి. అంతకు మించి నిర్వహించినా మేము సిద్ధమే.

రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా, అన్నింటికీ సరైన సమాధానం ఇస్తాం.

వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైనైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము.

వ్యవసాయ విస్తీర్ణంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి కేసీఆర్ గారు చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తాం.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం.

అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం.

ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం.

రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది.

రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు.

10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు.

రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు.

మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది?

పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది?

పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి.

రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి.

600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.

75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు.రైతులకు కాంగ్రెస్ చేసిన మోసం పైన అసెంబ్లీలో చర్చ జరగాలి.

ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాల పైన చర్చిద్దాం.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది.

ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి.

కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరగాలి.

కాళేశ్వరంతో పాటు అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

అది పీసీ గోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ గోష్ కమిషన్.దాని పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం



# బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీ:ఎంపీ రాహుల్ గాంధీ

వార్తా 2 లో

# గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన BAC సమావేశం



తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన , తన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ ( BAC) , సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనా చారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు . తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

31 ఆగస్ట్ 2025 ఆదివారం

# మానవాళికి ఆదర్శం...

# రాధాకృష్ణుల ప్రేమ తత్వం

భాద్రపదమాసం లోని అష్టమి శ్రీకృష్ణ పరమాత్మ పూజకు ఉత్కృష్టమైన రోజు. ఈ నాడు పవిత్ర ప్రేమకు చిహ్నంగా చెప్పబడుతూ ఉన్న రాధా కృష్ణులను పూజించడం సాంప్రదాయం. ఈ దినానికి 'రాధాష్టమి' అని పేరు. ఈ రోజు రాధాకృష్ణులను పూజించడం వల్ల సంసార సుఖం లభిస్తుందని, భార్యాభర్తల మధ్య అనురాగం పెరుగుతుందని చెప్పబడుతూ ఉంది. రాధాయ నమః అనే మంత్రాన్ని శ్రీకృష్ణుడు ఆ దేవి నుంచి రాస మండలంలో ఉపదేశ రూపంలో పరిగ్రహించాడని, అదే మంత్రాన్ని గురు పరంపర నుంచి నారదుడు గ్రహించాడని 'పద్మ పురాణం' చెబుతున్నది. రాధ జన్మ వృత్తాంతం గురించి భిన్నగాథలు వ్యాప్తిలో ఉన్నాయి. ఆమె కేదారుడు అనే రాజుకు యజ్ఞ కుండంలో పుట్టిన కుమార్తె అని చెబుతారు. పేరు బృంద అని, కృష్ణుణ్ని భర్తగా పొందాలని కోరి తపం ఆచరిస్తే ఆయన ప్రత్యక్షమ య్యాడని విశ్వసిస్తారు. ద్వాపర యుగంలో రాధ తనను సేవించడం వల్ల ఆ ప్రదేశం 'బృందావనం'గా మారుతుందని వరమిచ్చాడనీ ఆ గాథ సారాంశం. వృష భానుడు, కళావతి దంపతులకు పుట్టిన తనయకు గర్గ మహాముని 'రాధ' అని నామకరణం చేశాడు. బ్రహ్మవైవర్తం ప్రకారం, దూర్వాస ముని 'రసరశ్మి' అని పేరు పెట్టాడు. శ్రీకృష్ణుణ్ని రాధాదేవి తన మనసులో లయం చేసి విజయం సాధించిన రోజు– భాద్రపద శుద్ధ అష్టమి. అందుకే 'రాధాష్టమి'గా వ్యవహరిస్తారు. శ్రీకృష్ణుణ్ని ప్రాణాధారంగా చేసుకొన్న రాధ ఆయన వామ పార్శ్వం నుంచి పుట్టిందని చెబుతారు. ఆమె పుట్టగానే రాస మండలంలో కృష్ణుడి సేవకోసం ధావనం (పరుగు) సాగించడం వల్ల రాధగా మారిందని బ్రహ్మవైవర్త పురాణం వివరిస్తోంది. గోలోకాన్ని మహారాస మండలి అంటారు. నిత్య బృందావనం, శ్వేత మండలి అని కూడా వ్యవహరిస్తారు. అది ఒక మహా రస జగత్తు. ఆ జగత్తుకు ప్రభువు గోపాలుడు. ఆయనే రాధా మాధవుడు. ఆ రస సమ్రాట్ శక్తినే రాసేశ్వరిగా భావిస్తారు. 'రాసము' అంటే గోకులంలోని ఒక క్రీడావిశేషం, సల్లాపం అని అర్థాలున్నాయి. ధావనం అంటే పరుగు. రాధాకృష్ణులు– ద్వంద్వ సమాసం. ఆ మాట వినగానే అద్వైత ప్రణయం గోచరిస్తుంది. అప్రాకృతమైన జగత్తులో– ముక్త ధామం, వైకుంఠం, గోలోకం అనే మూడు ప్రధాన లోకాలు ఉన్నాయని నారాయణోపనిషత్తు వర్ణిస్తుంది. రాధ అంటే భగవంతుని విశేషముగ ఆరాధించునది అని (భక్తీ అని ) అర్థము. అనగా అత్యంత భక్తురాలు. కుండలి నుండి మూలాధార వరకు జాలువారుతున్న అమృత బిందువులను (విశ్వశక్తిని) ధారలా భూలోకము నుండి (మూలాధారా) వైకుంఠము (సహస్రారం)నకు తీసుకుని వెళ్ళగలిగే ఒక శక్తి... ధార...రాధ ... ఇదో నిరంతర వాహిని ...ఇదే ధ్యానం ...భక్తీ ... ప్రేమ...కృష్ణుడనగా ఆకర్షించు వాడని యర్థము. నిరంతరం ఆత్మ అంతర్ముఖం కమ్మంటుంది. కాని మనం అత్మరాత్మ మాట వినం. ఇంద్రియాలు చెప్పినది చేస్తూ ఉంటాము. రాధ యనగా సిద్ధింప చేయునది అని అర్దము (మోక్షం). కృష్ణ (సాధకుడు) ఎక్కడ ఉంటే (నిరంతర) ధార (రాధ) అక్కడ ఉంటుంది. శ్రీకృష్ణుడికి రాధ ప్రాణాధికురాలైన ప్రియురాలు. మహా ప్రకాశ వంతమైన గోలోక రాస మండలంలో రాధాకృష్ణులే ఆది దంపతులు. నాలుక కొన నుంచి పుట్టిన కన్య 'రాధ' కాలాంతరంలో రెండు రూపాలు ధరించిందని పురాణ కథనం. అందులో ఒకటి లక్ష్మి రూపమని, రెండోది రాధ ప్రతిరూపమని భావిస్తారు. భౌతిక భావాలకు, ప్రేమకు ఎటువంటి సంబంధం లేదని రుజువు చేసిన ప్రేమ రాధా కృష్ణులది. వారి ప్రేమ మీరా భాయి దగ్గర నుండి కబీర్ దాస్ వరకు ప్రతి ఒక్కరికీ ప్రేరణనిచ్చి రచనలు చేసేలా ఉసిగొల్పింది. ఈ నాటికీ ప్రేమికులను లేదా పెళ్ళైన ముచ్చటైన జంటను పోల్చాలి అంటే రాధా కృష్ణుల వలెనే ఉండమని దీవిస్తున్నారు అంటేనే అర్థం చేసుకోవచ్చు. ఈ విశ్వమే అంతమైనా వీరి ప్రేమ మాత్రం మధుర కావ్యంలా ఎప్పటికీ నిలిచి ఉంటుంది. రాధా కృష్ణులు ప్రేమకు స్వచ్ఛమైన రూపం, వారి ప్రేమ హృదయంలో వికసించే పూలతోట వంటిది. ఇంద్రియాలకు చెందిన సాధారణమైన సంబంధం కాదు , అనిర్వచనీయమైనది. ఇప్పటికీ, ఎప్పటికీ చెక్కు చెదరని ప్రేమ అంటే రాధా కృష్ణులే మొదట స్ఫురణకు వచ్చేది. జీవితంలో అన్నిటినీ పొందగలిగిన కృష్ణుడు, ఏదైనా కోల్పోయాడు అంటే అది రాధ ప్రేమనే. అంతగా కృష్ణుని మనసునే కలచి వేసిన అంశంగా రాధ మిగిలి పోయింది. రాధామాధవం ఎంత రమణీయం! రెండు పవిత్ర హృదయాల దివ్య సంగమం, స్వచ్ఛమైన ప్రేమకు అచ్చమైన ప్రతిరూపం. తనను తాను ప్రేమించుకుందుకు, తన నుండి తాను వేరుపడి మాధవుడు రాధగా జన్మించాడు. రాధ లోకోత్తర సౌందర్యమూర్తి. అరవిందం లాంటి అందం. మకరందం లాంటి మనస్సు. ఇలకు దిగిన ఇంద్ర ధనుస్సు. ప్రణయ మాధురి, రాధా సుందరి. మాధవుడు సౌందర్య సారసర్వస్వం. కోటి మన్మథ లావణ్య కోమలాంగుడు. త్రిజగన్మోహన నీలవర్ణ శోభితుడు. సకల సద్గుణ భూషితుడు. నిర్మల హృదయుడు. నిర్గుణుడు. బృందావనంలో, పాల నురగతో సరిగంచులు దిద్దించిన కొత్త చీర ధరించి, విశేషమైన అలంకారాలతో, చందనం పూసిన కుందనపు బొమ్మలా వినూత్న శోభను రాధ విరజిమ్ము తుంటే, ఆమె ఎదురుగా కృష్ణుడు, సహజాలంకార సుందరుడు, రాగరంజితుడు, అనురాగ బంధితుడు రాధ సన్నిధిలో ఏకాంతంలో తన్మయుడై ఉంటాడు. శ్రీకృష్ణుని ప్రియురాలు రాధ జన్మదిన వేడుకలను రాధాష్టమి సందర్భంగా, రాధా కృష్ణుల విగ్రహాలకు పెరుగు, పాలు, పండ్ల రసాలు, పాలు, కొబ్బరినీరు తదితరాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తితో గీతాలు ఆలపిస్తారు. ప్రత్యేక పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాధా కృష్ణుల విగ్రహాలను అభరణాలు, నూతన వస్త్రాలతో విశేషంగా అలంక రిస్తారు. బృందావనంలో ముఖ్యమైన ప్రదేశాలను భక్తులకు తెలియజేస్తూ వాటి విశిష్టతతో కూడిన వీడియోను ప్రదర్శిస్తారు. రాధను కీర్తిస్తూ వైష్ణవ ఆచార్యులు స్వరపరిచిన అద్భుత పాటలు ఆలపిస్తారు. అమ్మవారికి విశేష హారతి తర్వాత పవళింపు సేవ నిర్వహిస్తారు. పవిత్ర ప్రేమకు చిహ్నంగా భావించి రాధా కృష్ణులను పూజిస్తారు. రాధా కృష్ణులు ఏకైక రూపులు. రాధా కృష్ణులను ఆరాధించడం వల్ల భార్యాభర్తల మధ్య అనురాగం పెరుగుతుందని విశ్వాసం.

# సురవరం సుధాకర్ రెడ్డి గారు నమ్మిన సిద్ధాంతాన్ని వీడలేదు



కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు%ొ%ఎంత ఎత్తుకు ఎదిగినా సురవరం సుధాకర్ రెడ్డి గారు నమ్మిన సిద్ధాంతాన్ని వీడలేదు

ఏ జెండానుమోయడం గొప్పగా భావించారో చివరి శ్వాస వరకు ఆ జెండా నీడలోనే ఉండటం చాలా అరుదు

అలాంటి వారిలో సురవరం సుధాకర్ రెడ్డి గారు ఒకరు

సమాజంలో చైతన్యం తీసుకువచ్చేందుకు నిరంతరం శ్రమించిన కమ్యూనిస్టు యోధుడు సురవరం

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గోల్కొండ పత్రికతో ఆనాడు సురవరం ప్రతాపరెడ్డి పోరాటం చేశారు

మొదటి తరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లాకు వన్నె తెచ్చారు

రెండో తరంలో జైపాల్ రెడ్డి, సురవరం సుధాకర్ రెడ్డి జిల్లాకు వన్నె తెచ్చారు

సురవరం సుధాకర్ రెడ్డికి మంచి గుర్తింపు ఇచ్చే విధంగా మంత్రివర్గంతో చర్చించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటాం

ఆనాడు సుధాకర్ రెడ్డి గారి సూచన మేరకు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకున్నాం

ప్రజల కోసం పోరాటం చేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది

అలాంటివారి చిరునామా తెలంగాణలో శాశ్వతంగా ఉండాలి

అందుకే మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటాం

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం

ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు చేసుకుంటున్నాం

నిత్యం ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

కమ్యూనిస్టులు తలచుకుంటే ప్రభుత్వాలు దిగిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా

కమ్యూనిస్టు సిద్ధాంత పరిధి పెరగాలి

కమ్యూనిజమ్ అంటే కేవలం లైబ్రరీలో చదివే పుస్తకం కాదు.. ప్రజల పక్షాన పోరాడే చైతన్యం

రాజ్యాంగాన్ని మార్చాలన్న ఆలోచన చేసే వారి నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

జాతీయ స్థాయి రాజకీయాల్లో సురవరం లాంటి వారి అవసరం ఇప్పుడు ఉంది

దేశంలో అధికారంలో ఉన్న వాళ్లు%ొ%. ఎన్నికల కమిషన్ ను కూడా భాగస్వామ్యం చేసుకుని అధికారం పదిలపరుచుకోవాలనుకుంటున్నారు

వారికి వ్యతిరేకంగా ఉండే ఓట్లను తొలగించాలని ప్రయత్నిస్తున్నారు

ఇది దేశ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం

ప్రజాస్వామ్యవాదులారా ఒక సారి ఆలోచించండి%ొ% నాలుగు నెలల్లో కోటి ఓట్లు పుట్టగలవా?

బీహార్ ఎన్నికల్లో ఓట్ల తొలగించి గెలవాలని ప్రయత్నిస్తున్నారు

ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు

మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది

విపరీతమైన పోకడలను కట్టడి చేసేందుకు మనమంతా కలిసి కట్టుగా పనిచేయాలని ఈ వేదికగా కోరుతున్నా..

# BAC నుండి వాకౌట్ చేసిన BRS

## కాంగ్రెస్, బిజెపిలు దొంగ నాటకాలు ఆడి రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. మాజీ మంత్రి హరీష్ రావు



యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకుల పిల్లల మరణాలు సహా ఇతర ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీలో సమయం ఇవ్వకుండా రెండు రోజులే నడుపుతామని ప్రభుత్వం చెప్పడంతో BAC నుండి వాకౌట్ చేసిన BRS

మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఏ అసెంబ్లీ మీడియా పాయింట్

15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నడపాలని బీఏసీ సమావేశంలో కోరాం.

చాలా గ్రామాల్లో కరెంటు, రోడ్లు లేవు. ప్రాణాలు కోల్పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మొదటి ప్రాధాన్యత కింద రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన ప్రాణ నష్టం, పంట నష్టంపై అసెంబ్లీలో చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది.

రెండో ప్రధానమైన సమస్య యూరియా కొరత.

రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాంగ్రెస్, బిజెపిలు దొంగ నాటకాలు ఆడి రైతులను ఇబ్బంది పెడుతున్నాయి.

యూరియా కొరతకు కారణం బిజెపి, కాంగ్రెస్ అన్నదానిపై చర్చిద్దామని కోరాం.

ఎరువుల కొరత తీర్చేందుకు అసెంబ్లీలో చర్చించాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది.

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేక మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అంటురోగాలపై చర్చించాలని కోరాం.

గురుకులాల్లో 100కు పైగా మరణాలు జరిగాయి.

వాటిపై చర్చించాలని కోరాము.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ పై చర్చించాలని కోరాం.

ఫోర్త్ సిటీలో ముఖ్యమంత్రి సోదరులపై వస్తున్న అరాచకాలపై చర్చ కోరాము.

ఉద్యోగుల పిఆర్సిడిఎల్ఐ గురించి చర్చించాలని కోరాము.

బనకచర్లపై చర్చించాలని కోరాము.

రెండే రోజులు అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం చెబుతున్నది

ప్రజా సమస్యలపై చర్చించకుండా సభ వాయిదా వేసుకుని పారిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది.

వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాల గురించి చర్చిద్దాం అంటే బురద రాజకీయాలు చేస్తున్నారు.

ప్రజలు పడుతున్న బాధల గురించి మాట్లాడడానికి ముందుకు రాకపోవడంతో బీఏసీ సమావేశం నుండి వాకౌట్ చేసి బయటకు వచ్చాం.

వరదలపై, యూరియా కొరతపై మాట్లాడటం కంటే ప్రభుత్వానికి ఇంకేమి ప్రాధాన్యత ఉంటుంది?

ప్రభుత్వ ధోరణి చూస్తుంటే కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పెట్టి బురద రాజకీయాలకు పాల్పడాలని చూస్తున్నట్టు ఉంది.

ఒక్కరోజు కాదు నాలుగు రోజులైనా సరే కాళేశ్వరం కమిషన్ పై మాట్లాడదాం కానీ ముందు ప్రజలు కష్టాల గురించి చర్చిద్దామని కోరాం.

కాళేశ్వరం, బీసీ బిల్లు రెండు రేపే చర్చించి వాయిదా వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుంది.

ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వ వైఖరికి నిరసన నిరసనగా బీఏసీ నుంచి వాకౌట్ చేసాం..

రేపు సభలో ఏం చర్చిస్తారో రాత్రి 9 తర్వాత తెలుపుతామని సమాధానం ఇచ్చారు.

రేపు అసెంబ్లీలో పెట్టే చర్చ గురించి సమాచారం ఇవ్వకపోతే ప్రతిపక్షాలు ఎలా ప్రిపేర్ అవుతాయి.

ప్రతిపక్షాల గొంతు నొక్కడమంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే.

ప్రజాపాలన మాదంటూ రాజ్యాంగాన్ని చేతుల్లో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ ఏమని సమాధానం చెబుతారు.

15 రోజులు అసెంబ్లీ నిర్వహించకుండా కేవలం రాజకీయాల కోసం రెండు రోజులు అసెంబ్లీ నిర్వహించడం దుర్మార్గం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యం.

స్థానిక సంస్థలపై ప్రభుత్వం ఎలాంటి ఎజెండా తెలుపలేదు

# బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీ:ఎంపీ రాహుల్ గాంధీ

పాట్నా, ఆగస్టు 30 బీజేపీ, ఆర్?ఎస్?ఎస్, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా బిహార్‌లోని ఆరాలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి రాహుల్ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నరు బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిపిన దాడిపైగా అభివర్ణించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్?డీఏ ప్రభుత్వం విజయవంతమైందని ఆరోపించారు. కానీ బిహార్‌లో మాత్రం బీజేపీ, ఈసీ ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని చెప్పారు. ఓటు అనేది దళితులు, మైనారిటీలు, మహిళలకు ఒక హక్కు అని అన్నారు. కానీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వారి ఓట్లను చోరీ చేస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగం ఓటు హక్కును హామీని ఇస్తుందని అన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుని ప్రజల ఓటు హక్కును తొలగించడం ద్వారా బీజేపీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని విమర్శించారు. ఇకపై దేశంలోని ఏ ప్రాంతంలోనూ బీజేపీ ఓట్లను దొంగిలించడానికి మేం అనుమతించమని పేర్కొ న్నారు. తాముచేపడుతున్న కార్యక్రమాలతో ప్రజలు బీజేపీ నాయకులను ఓటు దొంగలుగా పిలుస్తున్నారని అన్నారు.బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారు'ఇక ఈ యాత్రలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పచ్చి నిర్ణయంగా అభివర్ణించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకానికి భయపడుతోందని అన్నారు. 'బీజేపీకి రోజులు ముగిశాయి. ప్రజలు గద్దె దింపుతారు. బిహార్ ఎన్నిక కీలకం కానున్నాయి. దేశం మొత్తం దీనిని గమనిస్తోంది. మీ ఉత్సాహం చూస్తుంటే మీరు బీజేపీని గద్దె దించుతారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రజలను వాడుకుని నాశనం చేసే పార్టీ బీజేపీ. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆశించాం. కానీ అది ఇప్పుడు బీజేపీకి జుగాడ్ కమిషన్?గా మారిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని 80 స్థానాల్లో బీజేపీ కేవలం 33 సీట్లు మాత్రమే గెలిచింది. అవధ్ (ఉత్తరప్రదేశ్ పాత పేరు) ప్రజలు ఇప్పటికే బీజేపీని గద్దె దించారు. ఇప్పుడు మగధ్ (బీహార్ పాత పేరు) ప్రజల వంతు వచ్చింది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది. ట్రంప్‌కు వీరు భయపడ్డారు.

సుంకాలతో వ్యాపారులను కష్టాల్లోకి నెట్టారు. బీజేపీ నోరు మూయించ బడినందువల్ల మౌనంగా ఉంది' అని అఖిలేశ్ యాదవ్ ఎద్దేవా చేశారు.

ఇక ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, ఇతర మిత్ర పక్షాల ప్రతినిధులు, టీఎంసీ నుంచి మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, లలితేశ్ త్రిపాఠి సెప్టెంబర్ 1న జరిగే యాత్ర చివరి రోజు కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# పెన్షన్లపై పాలకుల మడతపేచీ

భారత ప్రధాని గతవారం బీహార్ సభలో మాట్లాడుతూ పదవీచ్యుతి నూతన బిల్లు చట్టం సందర్భంగా ప్రజాప్రతినిధులను ప్రభుత్వ ఉద్యోగితో పోల్చి చిరుద్యోగి అరెస్టయి కేవలం 48 గంటలపాటు జైల్లో ఉంటే సస్పెండ్ చేసే నిబంధన ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు 30 రోజులు జైల్లో ఉంటే పదవినుండి ఎందుకు తొలగించకూడదు అని ప్రతిపక్షాలకు ప్రశ్నించిన విషయం ప్రజలు గమనించే ఉంటారు. అదే సమయంలో మరొక ప్రశ్న ప్రతి ఉద్యోగికి తలెత్తి ఉండవచ్చు! ఇదే పెన్షన్ విషయంలో ప్రజాప్రతినిధితో ఉద్యోగికి ఎందుకు పోల్చరు? రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటూ ప్రభుత్వం కోసం 30 ఏళ్ల పాటు సేవ చేసిన ఉద్యోగికి లేని పెన్షన్ 3 ఏళ్ళు కూడా సరిగ్గా పని చేయని ఎంపి, ఎంఎల్ఎకి పెన్షన్ ఇవ్వడం సబబా! ప్రజాప్రతినిధులకో న్యాయం, ప్రభుత్వ ఉద్యోగులకో న్యాయమా? కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ విషయంలో ఆలోచించాల్సిన అవసరం లేదా? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం వారి బాధ్యత కాదా? తెలంగాణ ఎంప్లాయీస్ జాక్ (టిజిఇజెఎసి) సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించి ఉద్యోగుల 63 వివిధ డిమాండ్లను సాధించడానికి దశలవారీ ఉద్యమాలను ఉధృతం చేస్తున్న నేపథ్యంలో పెన్షన్ గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత హామీనిచ్చిన ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. ఏ చదువు లేకపోయినా, ఎన్ని కేసులున్నప్పటికీ, రాజకీయ నాయకుల అండదండలతో, ధనబలంతో కేవలం ఒకే ఒకసారి ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్సి లాంటి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఐదు సంవత్సరాలు కాదు, కేవలం ఒక్కరోజు మాత్రమైనా పదవిలో ఉండి ఉంటే, వీరికి కోట్ల వ్యాపారం ఉన్నప్పటికీ వీరికి జీవితాంతం పెన్షన్ ఇచ్చే చట్టాలు తమకు అనుకూలంగా తయారు చేసుకొని, 61 ఏళ్ళ వయసు వచ్చే వరకు ఉద్యోగ సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఉన్న పెన్షన్ లేకుండా చేసి, చట్టాన్ని మార్చి ఒపిఎస్‌ను సిపిఎస్ ల మార్చడం సమానత్వమా? ఇది ఉద్యోగుల పట్ల ద్రోహం కాదా? పెన్షన్ ఇచ్చే ఆచారం ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి కన్నా ముందే బ్రిటిష్ రాజ్యమే ప్రారంభించిన మూలాలున్నాయి. 1924లో పౌర సంస్థలపై రాయల్ కమిషన్ భారతదేశంలో పని చేస్తున్న తన నియామకాలకు పదవీ విరమణ తర్వాత సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఓపిఎస్ (పాత పెన్షన్స్ పథకం) మూలాలు బ్రిటిష్ రాజ్యం నుండే కలిగి ఉన్నందువలన భారత ప్రభుత్వ చట్టం 1935 స్వీకరించడం వలన పూర్వకాలంనుండే ఉద్యోగుల సేవకు ప్రతిఫలంగా విరమణ అనంతరం వారి కుటుంబానికి జీతంలో సగం, దశలవారీగా మారుతూ ఆర్థిక చేయూత వచ్చేది. కానీ కేంద్రప్రభుత్వం ఆర్థికభారం తగ్గించడానికనే కారణంతో కేవలం ఉద్యోగస్థులనే దృష్టిలో ఉంచి 2004 జనవరి 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)ను అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా పాత పెన్షన్(ఓపిఎస్) స్కీమ్‌ను రద్దు చేసి కాంట్రిబ్యూటరీ స్కీమ్ (సిపిఎస్)ను అమల్లోకి తెచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో 2004, సెప్టెంబర్ 1 నుండి అమలైంది. దీని అమలుకోసం కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చినప్పటికీ రెండు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, త్రిపుర మాత్రం పాత పెన్షన్ స్కీమ్‌ను వెంటనే రద్దు చేయకుండా కొనసాగించాయి. అదే విధంగా ఒపిఎస్‌ను ముందు రద్దు చేసిన రాష్ట్రాలు హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ వంటివి ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తిరిగి ఒపిఎస్ పాత పెన్షన్‌ను అమలు చేసారు. తెలంగాణలో కూడా ఉద్యోగుల పాత పెన్షన్ (ఒపిఎస్) ను అమలు చేయాలనీ గతంలో ప్రతిపక్షంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అప్పట్లోనే డిమాండ్ చేసారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాతపెన్షన్‌ను పునరుద్ధరిస్తామని ఎన్నికల వాగ్దానం చేసారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కూడా 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి పాయింట్‌లోనే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తామని ఉద్యోగులకు మాటిచ్చారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌లో ఇటు ఉద్యోగులు ప్రతి నెలా జీతంలో 10%, అటు ప్రభుత్వం 10% వంతున జమ చేసి భవిష్యత్ ఆధారిత ప్రయోజనం కోసం మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి పదవీ విరమణ సమయంలో ఉన్న మార్కెట్ విలువను బట్టి ఉద్యోగికి అందులోనుండి కేవలం 60% మాత్రమే అందిస్తారు. ఇందులో మళ్లీ ఆదాయపు పన్ను, జిఎస్‌టి ఉంటుంది. మిగిలిన 40% ఇన్సూరెన్స్ కంపెనీలో ఏదో ఒక ప్లాన్ తీసుకొని అందులో నుండి ఏడాదికి కేవలం 6 శాతం వరకు పెన్షన్ రూపంలో వస్తుంది. మొత్తానికి సిపిఎస్ పెన్షన్ ఖచ్చితంగా ఇంత వస్తుందని భరోసా లేదు. పైగా అప్పటి మార్కెట్ విలువల్లో తేడాలు వస్తే గనుక ఉద్యోగి కొంత మేరకు నష్టపోవచ్చు! ఈ విధమైన గ్యారంటీ లేని పెన్షన్ వద్దని దేశంలోని ఉద్యోగస్థులందరూ ఎంత మొత్తుకున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలు ఆర్థిక భారం అనే సాకుతో సిపిఎస్ ను రద్దు చేయడం లేదు. ఎన్నికలప్పుడు ప్రకటించే కోట్ల రూపాయల ఉచితాలు ఆర్థిక భారం కావా? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన మేనిఫెస్టోలోని అంశాలైన నూతన పిఆర్‌సి, డిఎలు, హెల్త్‌కార్డులు (ఇహెచ్ఎస్), పెండింగ్ బిల్లులు, 317 బాధితులు, బదిలీలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఇలా అనేక వాగ్దానాలున్నాయి. ఐదు డిఎలలో కనీసం మూడు ఇస్తారని భావిస్తే కేవలం ఒకటి మాత్రమే ఇచ్చి ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. పదవీవిరమణ పొందుతున్న వారు బెనిఫిట్స్ పొందలేక రోడ్డునెక్కే పరిస్థితి నెలకొంది. పిఆర్‌సి పాతాళంలోకి వెళ్ళింది. పాత పెన్షన్ మాట పాతదైపోయింది. మూడు నెలల క్రితం కనీసం నిరసన తెలుపుదాం అనే సమయంలోనే ఉద్యోగస్థుల కన్నా ముందే సిఎం స్పందించి నన్ను కోసినా సరే పైసల్ లేవని అసహనం వ్యక్తం చేయడంతో ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వానికి సహకరిద్దామని వారి డిమాండ్‌లతో పాటు నిరసన కార్యక్రమాలకు విరామమిచ్చి ప్రభుత్వానికి సహకరించారు. తరువాత వివిధ మంత్రులు అధికారులతో ఏర్పడ్డ ఉపసంఘం పలు దఫాలుగా జరిపిన చర్చల్లో కాలయాపన తప్ప ఎలాంటి ఫలితం లేకుండాపోయింది. తెలంగాణలోని టిజిఒ, టిఎన్‌జిఒ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వమంటే మన ప్రభుత్వమే అనుకొని ఆశతో కొన్ని ముఖ్యమైన డిమాండ్ లను అయినా అమలు చేస్తుందనుకొని ఇప్పటివరకు ఎంతో ఓపికతో ఉన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు ఎన్నో నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 ఏళ్ళు కావస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగ సంఘాలు ఎలాంటి నిరసనలు చేయలేదు. కానీ వివిధ సంఘాల సభ్యులు, ఉద్యోగస్థులు నిరాశతో, అసహనానికి గురవుతూ వ్యతిరేక గళం పెరగడంతో తప్పని పరిస్థితుల్లో టిజిఇజెఎసి నాయకులు మళ్ళీ దశలవారీగా వివిధ ఉద్యమాలను చేపట్టబోతున్నారు..

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

విజయవాడ, ఆగస్టు 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

విజయవాడ, ఆగస్టు 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర..

నెల్లూరు, ఆగస్టు 20, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడింది. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్ కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెరోల్ కు సంబంధించి సిఫార్సు కూడా చేసిన సంగతి తెలిసిందే. అయితే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణలో తేలనుంది. అయితే కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు. శ్రీధర్ రెడ్డిని హత్యచేస్తే డబ్బే డబ్బు అంటూ మద్యం మత్తులో మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఆ వీడియోలో ఎవరి పేర్లు వినిపించలేదు. దీనిపై కోటంరెడ్డి అనుచరులు మాత్రం వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారని చెబుతుండటంతో సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా స్పందించారు. ఈ వీడియో విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర చేసిందెవరు? వారి ప్లాన్ వెనక ఉన్నదెవరు? అన్నదానిపై దర్యాప్తు చేస్తామని అంటున్నారు. మద్యం మత్తులో హత్య ప్రణాళికపై చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ లను పట్టుకుంటే తప్ప అసలు విషయాలు తెలియవు. ఆయన కోరితే భద్రత కల్పిస్తామని చెప్పారు.

## చెన్నై. హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్...
### అమరావతి నుంచి కొత్త లైన్లు

విజయవాడ, ఆగస్టు 30, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి. హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి. ఈ మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఅం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది. ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది. హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్-బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.
హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

## వైసీపీ ఉక్కు రాజకీయం

విశాఖపట్టణం, ఆగస్టు 30, ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్టపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది. చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు. ఇక వారికి మిగిలింది వైజాగ్ స్టీల్ ప్లాంట్. కూటమి నేతల అస్పష్ట ప్రకటనల మధ్య స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విపక్షాలు ఉద్యమిస్తే కచ్చితంగా ప్రజలు మద్దతు వారికి ఉంటుంది. మరి ఇలాంటి అవకాశాన్ని వైసిపి ఏ మాత్రం వాడుకుంటుందో చూడాలి అంటున్నారు ఎనలిస్ట్ లు.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

ఒంగోలు, ఆగస్టు 30, దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగదారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా సోమవారం జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు. ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. "భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి" అని సంజయ్ ఖన్నా అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు. బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన" అని ఆయన పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు. 2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది.

అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో, బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యేలకు పవన్ వార్నింగ్

## నివేదికలు ముందు పెట్టిన జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 30, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సర్వే చేయించినట్లు తెలిసింది. కొందరి ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు రావడంతో ఈ సర్వేను నిర్వహించారు. విశాఖలో జరిగిన పార్టీ ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వారి పనితీరును ఆయన వారి ముందుంచారు. అధికారంలోకి వచ్చి ఏడాది అయిన తర్వాత జనసేన పార్టీ ఎమ్మెల్యేల పెర్ ఫార్మెన్స్ ను అంచనా వేశారు. గత కొంతకాలంగా జనసేన ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని విషయాల్లో అంటే మద్యం, ఇసుక వంటి విషయాల్లో తలదూర్చడంతో పాటు కొన్ని కాంట్రాక్టుల పనుల్లో ఎమ్మెల్యేలు చేతివాటం ప్రదర్శించడం వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విశాఖలో మూడు రోజుల పాటు జరగనున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో మొదటి రోజున ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమై నియోజకవర్గాల్లో జరుగుతన్న అభివృద్ధి పనులను గురించి, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు జనసేన క్యాడర్ తో ఎమ్మెల్యల సంబంధాల గురించి కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ముఖ్య కార్యకర్తలు అసంతృప్తిగా ఉండటాన్ని గుర్తించిన పవన్ కల్యాణ్ వారిని దూరం చేసుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీకే నష్టమని ముఖం మీదనే తేల్చి చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు దూకుడు తగ్గించుకోవాలని హితవు పలికినట్లు సమాచారం. మరొకవైపు తాను ఎమ్మెల్యేలకు ర్యాంకులు ఇస్తానని, ర్యాంకుల్లో దిగువ స్థాయి ఉన్న ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలగాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకునేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యేకు చెప్పినట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు కూటమి నేతలను కూడా కలుపుకుని పోవాలని, గ్రూపులను కట్టవద్దని కొద్దిగా కటువుగానే హెచ్చరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తాను ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ఆ సమయానికి ఎమ్మెల్యేలు సెట్ కావాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది.

# పిన్నెల్లి బ్రదర్స్ కు వరుస కష్టాలు

గుంటూరు, ఆగస్టు 30, వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరోసారి జైలుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టులో పిన్నెల్లి సోదరులకు ఎదురుదెబ్బ తగలడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు పల్నాడు పోలీసులు సిద్ధమయ్యారు. పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఇద్దరూ నిందితులుగా ఉన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య కేసులో వీరిద్దరూ ఏ6, ఏ7 నిందితులుగా పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. అయితే రాజకీయ కక్ష సాధింపు తోనే తమపై అక్రమ కేసులు బనాయించారని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో వారికి ముందస్తు బెయిల్ లభించింది. గతంలో ఎన్నికల సందర్భంగా ఈవీఎం బాక్సులను ధ్వంసం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు అధికారిపై దాడికి యత్నించిన కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు జిల్లా జైలులో కొన్ని నెలల పాటు ఉండి శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే ఆ తర్వాత పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసులో కూడా వీరిని నిందితులుగా చేర్చడంతో ముందస్తు బెయిల్ ను హైకోర్టు నుంచి తెచ్చుకున్నారు. అయితే ఈరోజు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ ను హైకోర్టు కొట్టివేసింది.

పల్నాడు జిల్లాలో జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరుల కుట్ర ఉందని ప్రభుత్వం తరుపున న్యాయవాదులు వాదించారు. వీరు ఒక రెస్టారెంట్ లో సమావేశమై హత్యకు కుట్రపన్నారని, ఫోన్ లో కూడా మాట్లాడారని, టెక్నికల్ ఎవిడెన్స్ కూడా ఉందని న్యాయస్థానానికి న్యాయవాదులు చెప్పారు. వాస్తవాలు బయటకు రావాలంటే పిన్నెల్లి సోదరులను అదుపులోకి తీసుకుని విచారిస్తే తప్ప వెల్లడి కావని వాదించారు. వారిద్దరిపై రౌడీషీట్ కూడా ఉందని, గతంలో నేర చరిత్ర కూడా ఉందని చెప్పడంతో హైకోర్టు ముందస్తు బెయిల్ ను కొట్టివేసింది.

## తలనొప్పిగా మారిన యూరియ

హైదరాబాద్, ఆగస్టు 30, తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యూరియా చుట్టూ తిరుగుతున్నాయి. యూరియా సరైన స్థాయిలో సరఫరా కాకపోవడంతో తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సప్లై చేయకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వాస్తవానికి యూరియా సరఫరా చేయడం లేదని బిజెపి పార్లమెంట్ సభ్యుడు చెప్పినప్పటికీ.. గులాబీ పార్టీ మీడియా రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోంది. తన అనుకూల సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఇవేవీ తెలియని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని చెప్పుకుంటున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో యూరియా కొరతను సాకుగా మార్చుకొని.. ఎన్నికల్లో లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి చూస్తోంది. ఇదే అదునుగా ఎరువు కష్టాలకు కారణం రేవంత్ ప్రభుత్వం అని ప్రొజెక్ట్ చేస్తోంది. దానికి తగ్గట్టుగానే కొంతమంది రైతులతో నెగిటివ్ కామెంట్స్ చేయించి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నది.. దురదృష్టవషత్తు ఇలాంటి ప్రచారానికి అడ్డుకట్ట వేసి.. గట్టి కౌంటర్లు ఇవ్వాల్సిన అధికార పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండిపోయింది. భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఎండ కట్టడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలం అవుతూనే ఉంది. ఆ పార్టీ సోషల్ మీడియా ఎప్పటికీ మేల్కొంటుంది.. ఎప్పుడు గట్టి కౌంటర్లు ఇస్తుందో అంతు పట్టకుండా ఉంది. స్థానిక ఎన్నికల ముందు రైతులు పడుతున్న యూరియా కష్టాలు అధికార పార్టీకి ప్రతిబంధకంగా మారుతాయి అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే రైతులకు యూరియా సప్లై చేసింది ఎవరనేది తెలియదు. పైగా తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరిగిపోయిన నేపథ్యంలో యూరియా కు విపరీతమైన డిమాండ్ ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కేంద్రం కావలసిన స్థాయిలో యూరియా సప్లై చేయడం లేదని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజెపి నాయకులు అంటున్నారు. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల యూరియా కొరత నెలకొందని.. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని బిజెపి నాయకులు అంటున్నారు.. అయితే రైతులు మాత్రం యూరియా కోసం ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి.. కావలసిన ఎరువులను తెలంగాణకు తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది ఉండదు. ఒకవేళ ఇదే తీరు కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిభంధకం తప్పదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే కంటే ముందు రేవంత్ ఈ సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది

# వివేకా హత్య కేసు, సుగాలి ప్రీతి...

## కేసులను ఛేధించడం ఎలా

విజయవాడ, ఆగస్టు 30, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వాటికి ప్రాణం వచ్చినట్లు అయ్యింది. ముఖ్యంగా అమరావతికి ఊపిరి పోసింది కూటమి ప్రభుత్వం. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించగలిగింది. అయితే రాష్ట్రంలో సంచలనంగా మారిన వివేకానంద రెడ్డి హత్య కేసు, సుగాలి ప్రీతి హత్య కేసులు కూడా త్వరగా ఛేదించి నిందితులకు శిక్షపడేలా కూటమి ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కలిగింది. కానీ ఏడాదిన్నర అవుతున్న ఈ రెండు కేసులు కనీస స్థాయిలో కూడా ముందుకు కదలకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ రెండు కేసులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందన్న ఆరోపణలు, అనుమానాలు ఉన్నాయి. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి వీటినే లేవనెత్తింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు కేసులను తేల్చేస్తామని ప్రకటనలు చేశారు. అందుకే టిడిపి మెడకు వివేకానంద రెడ్డి హత్య కేసు.. జనసేన మేడకు సుగాలి ప్రీతి కేసు చుట్టుకున్నాయి. వాటిని తేల్చకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ రెండు పార్టీలు మూల్యం చెల్లించుకోవడం తప్పదువైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనంగా మారింది. గుండెపోటు, నారా సుర రక్త చరిత్ర, సిబిఐ అంటూ రకరకాలుగా వైసిపి దారులు మళ్లించింది. కానీ ఆ గొడ్డలి వేటు రక్తపు మరకలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూపించాయి. ఈ హత్య ఆరోపణలన్నీ వైఎస్ కుటుంబ సభ్యులు చుట్టే తిరిగాయి. అవినాష్ రెడ్డి నేరస్తుడు అంటూ వివేక కుమార్తె సునీత, జగన్ సోదరి షర్మిల టార్గెట్ చేశారు. అందుకు తగ్గ ప్రాథమిక ఆధారాలను కూడా బయటపెట్టారు. అయినా సరే వైసీపీ హయాంలో కేసు విచారణ అడుగు ముందుకు పడలేదు. అవినాష్ రెడ్డి చుట్టూ జగన్ వలయంగా ఏర్పడి కాపాడగలిగారు అన్నది బహిరంగ రహస్యం. వివేకా కేసులో సునీతకు న్యాయం జరగాలి.. హూ కిల్డ్ బాబాయ్ అన్న ప్రశ్నకు జవాబు చెప్పాలి అంటూ గత ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ భారీ స్లోగన్ ఇచ్చింది. జగన్మోహన్ రెడ్డితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కు పెట్టింది. దోషులకు కొమ్ముకాస్తున్నారంటూ జగన్ పై నేరుగా టిడిపి కార్యకర్తల నుంచి నేతల వరకు విమర్శలు చేస్తూనే వచ్చారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర సమీపిస్తుంది.

ఇంకా వివేకా కేసు విషయంలో అసలు వాస్తవాలు బయటకు రావడం లేదు. సునీత ఆరోపిస్తున్న వ్యక్తులు ధైర్యంగా తిరగ గలుగుతున్నారు. వివేకా కుమార్తె సునీత పోరాటానికి ఫలితం దక్కలేదు. కానీ వైసీపీ హయాంలో సునీతతో పాటు ఆమె భర్తపై పెట్టిన కేసులను మాత్రం కోర్టు కొట్టి వేయడం ఉపశమనం. అంతకుమించి ఈ కేసు ముందుకు సాగలేదు. అధికారుల సైతం ఈ కేసు విచారణ పూర్తయిందని కోర్టుకు నివేదించారు. ఈ మొత్తం ఎపిసోడ్లో ఇంకా గందరగోళం నడుస్తోంది. ఇదిలా ఉంటే సుగాలి ప్రీతికేసు జనసేన మేడకు చుట్టుకుంది. 14 సంవత్సరాల గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారు. చేయకూడని పని చేసి మట్టుపెట్టారు. ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. అయితే ఈ కేసు మూలాలను, సాక్షాలను వైసిపి ప్రభుత్వం తుడిచేసింది అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పవన్ కళ్యాణ్. సుగాలి ప్రీతి హత్యకు గాను ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని.. వారి పోరాటాలకు ఫలితం దక్కాలి అంటూ నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో పవన్ హీరో చిత పోరాటం చేశారు. దీంతో ఈ కేసు బాధ్యత జనసేనపై పడింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉండడంతో ఇప్పుడు పవన్ ఈ కేసును తేల్చాల్సి వస్తోంది. సుగాలి తల్లి నేరుగా పవన్ పై ఇప్పుడు విమర్శలు చేయడంతో ఆయన స్పందించాల్సి వచ్చింది. జనసేన పోరాట ఫలితం మూలంగానే ఆ కుటుంబానికి న్యాయం జరిగిందని.. కానీ సుగాలి ప్రీతి కేసు లో నిందితులకు శిక్ష పడితేనే అసలు న్యాయం జరిగినట్టని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే ఈ రెండు కేసులను టిడిపి కూటమి తేలిగ్గా తీసుకుంటే మాత్రం ఇబ్బందికరమే. ఈ రెండు కేసులలో అసలు దోషులు ఎవరు? అనేది నిరూపించ లేకపోతే టిడిపి కూటమికి ఇబ్బందికరమే. నిరూపించగలిగితే మాత్రం వైసీపీ అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టిన వాళ్ళు అవుతారు.

# అల్లు అరవింద్ ఇంట విషాదం



హైదరాబాద్, ఆగస్టు 30, తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు అల్లు అర్జున్? ఆయన చేసిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైన కథాంశం అయితే ఉంటుంది? ఇక తను ఇంతకుముందు చేసిన 'పుష్ప 2' సినిమాతో 1850 కోట్లకు పైన కలెక్షన్లు రాబట్టి యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు. మరి అలాంటి అల్లు అర్జున్ ఇప్పుడు చేస్తున్న సినిమాలతో మరింత ముందుకు దూసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన నుంచి వచ్చే సినిమాలు అతని అభిమానులను అలరించడమే కాకుండా యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరిని మెప్పించే ప్రయత్న అయితే చేస్తున్నాయి. కాబట్టి ఆయన చేసే సినిమాల మీద యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరికి చాలా మంచి అంచనాలైతే ఉన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ డైరెక్షన్లో సినిమా చేస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇక పాన్ వరల్డ్ లో ఈ సినిమా మీద అల్లు అర్జున్ భారీ ఆశలైతే పెట్టుకున్నాడుఇక ప్రస్తుతం అల్లు అర్జున్ వాళ్ళ నాన్నమ్మ, అల్లు అరవింద్ వాళ్ల అమ్మ, అల్లు రామలింగయ్య భార్య అయిన అల్లు కనకరత్నం గారు 94 సంవత్సరాల వయస్సు లో వృద్ధాప్య సమస్యలను ఎదుర్కొంటు గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లోనే ఉంటున్నారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో ఈరోజు ఉదయం ఆమె కన్నుమూశారు? ప్రస్తుతం అల్లు అర్జున్ ముంబై లో అట్లీ సినిమాకు సంబంధించిన వర్క్ షాప్ లో బిజి గా ఉన్నాడు?ఇక ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన హైదరాబాద్ కి బయలుదేరాడు. ఇక ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో ఆమె అంత్యక్రియలు నిర్వహించబోతున్నారు? అల్లు రామలింగయ్య గారు లేకపోవడంతో కనకరత్నం గారు చాలా రోజుల నుంచి ఒంటరిగా ఉంటున్నారు. ఆమె చాలా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ గత కొద్ది రోజుల నుంచి హాస్పిటల్ లోనే ఉంటున్నారు. ఆమె ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోవడంతో అల్లు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇక అల్లు అరవింద్ అయితే తన తల్లిని కోల్పోయిన బాధతో తీవ్రమైనగ్భ్రాంతికి గురవుతున్నట్టుగా తెలుస్తోంది? ఇక ఇప్పటికే అల్లు అరవింద్ దగ్గరికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు వచ్చి తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు?

# క్లీన్.. గ్రీన్..అండ్ కట్

హైదరాబాద్, ఆగస్టు 30, మానవాళి మనుగడకు చెట్లు చాలా ముఖ్యం..హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్ గా మారిపోయింది..హైదరాబాద్ శివారు ప్రాంతంలో కూడా అభివృద్ధి చెందడంతో అక్కడ కూడా పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి..కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో చెట్లు నరికేస్తున్నారు..ఇప్పుడు ఇక్కడా అదే జరుగుతోంది..నగర శివారు ప్రాంతం? శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔఊ44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అందుకే రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే నగరం కాలుష్యకారకాలతో నరకంగా మారింది. కనీసం శివారు ప్రాంతాలైనా చెట్లతో మంచి ఆరోగ్య వాతావరణంతో కనిపిస్తుండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందంటున్నారు స్థానికులు. అభివృద్ధి పేరుతో ఇష్టారీతిన ప్రకృతి విధ్వంసం జరుగుతోందని, రోజూ ఈదారిన వెళ్తుంటే?ఆచెట్లు ఎంతో ఆహ్లాదకరంగా కనిపించేవని, చల్లటి గాలిని ఇస్తూ ఆరోగ్యానికి రక్షణ కవచంలా ఉన్న ఈచెట్లు కనుమరుగైపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇంత హడావుడిగా ఎందుకు నరికేస్తున్నారంటే..ఔఊ 44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ ఏడు కిలోమీటర్ల వరకు రోడ్డు విస్తరణ ఉంది.. 40 అడుగుల ఉన్న రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మారుస్తున్నారు..అందుకే ఈనరికివేత. ఒకేఅభివృద్ధి ముఖ్యమే కానీ, చెట్లను కాపాడడం అంతకుమించి ముఖ్యం..వేసవికాలం, వర్షాకాలంలో చెట్లు మనిషికి ఎంత ఉపయోగపడతాయో అందరికి తెలుసు. అలాంటి చెట్టును నరికితే భవిష్యత్ ఎంత భయంకరంగా ఉంటుందో కూడా తెలుసు అయినా సరే అధికారులు చాలా ఈజీగా నరికేసుకుంటూ పోతున్నారు. చెట్టును తొలగించడం తప్పనిసరైతే..నరకడం కంటే లేటెస్ట్ టెక్నాలజీతో మరోచోట వాటిని తరలించి బతికించొచ్చు కదా అన్నది.నరుకుతున్న చెట్లు ఇప్పటివి కావు. పాతిక ముప్పైఏళ్ల వయసున్నవి. ఇలాంటి చెట్లు పెంచాలంటే మరో పాతికేళ్లు ఆగాలి. కానీ వాటిని చిటికెలో నరికేస్తోంది మన అధికార గణం. చెట్లను నరికేందుకు ఖీడః డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ను కన్సల్ట్ అయింది. అక్కడ్నుంచి పర్మిషన్ కూడా ఇచ్చారని చెబుతున్నారు అధికారులు.అటవీశాఖ రెండు వైపులా పరిశీలించి ట్రీ ప్రొటెక్షన్ కమిటీకి సిఫార్సు చేశామని. ట్రీ ప్రక్షన్ కమిటీ ఇన్స్పెక్షన్ చేసి ట్రాన్స్ లొకేషన్ ద్వారా చెట్టుని వేరేచోట నాటడం, రిటెన్షన్ అంటే చెట్టును ఎక్కడ ఉందో అక్కడే ఉంచడం, ట్రీ ఫెల్లింగ్ అంటే చెట్టుని పూర్తిగా తొలగించడం లాంటి వాటికి అనుమతులు కూడా ఇచ్చింది. అయితే కొన్నింటిని ఒకచోటు నుంచి వేరే చోటకి తరలించినా బతకవనీ, అన్నిరకాలుగా చెక్ చేశాకే వీటిని తొలగిస్తున్నామంటోంది అటవీశాఖఅధికారులు అంతా ప్రాపర్‌గానే చేస్తున్నట్టు కనిపిస్తున్నా..ఇక్కడ చూస్తే మొత్తం తొలగిస్తున్నారు తప్ప, ట్రాన్స్ లొకేషన్ లాంటి చర్యలు అధికారులు తీసుకోవడంలేదంటున్నారు స్థానికులు. ఎంతో ఏపుగా పెరిగిన చెట్లను మరోచోటకు తరలించకుండా ఇష్టారీతిన తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో పృకృతి విధ్వంసం చేస్తే భవిష్యత్ అంతా భయంకరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## అడవిలో శవమై తేలిన యువతి కేసులో కీలక మలుపు

భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లిలోని అడవుల్లో కుళ్లిన స్థితిలో శవమైన వర్షిణి(22) కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇంట్లోనుండి వెళ్ళిపోయిన రోజే ఎవరో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు క్షుద్రపూజలు చేసినట్టుగా క్రియేట్ చేశారని భావిస్తున్నారు. యువతి సొంతూరు ఒడితల గ్రామానికి చెందిన ఓ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రేమ వ్యవహారంలోనే వర్షిణి హత్యకు గురైనట్లు సమాచారం.

# ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది’ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి. యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం” అని అన్నారు. స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు. కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, ‘స్వదేశీ’ ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది. కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి. మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది. మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, “మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు” అని చెప్పారు. ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది.”అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు” అని సాకేత్ గౌరవ్ అన్నారు. అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు.”ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు” అని సాకేత్ గౌరవ్ చెప్పారు.”భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు.”ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, “భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు” అని అన్నారు. అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది.”చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు” అని నితిన్ గుప్తా అన్నారు.”రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది.”అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న.

విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది.

గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.

దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం. లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, “భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి” అని అన్నారు. భారత్ దేశీయ రక్షణ రంగ ఉత్పత్తిని ప్రోత్సహించినప్పటికీ, రక్షణ పరమైన అవసరాల కోసం ఇప్పటికీ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడి ఉంది. యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కూడా భారత్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. 2023 గణాంకాల ప్రకారం, భారత్ తన రక్షణ బడ్జెట్‌లో 36 శాతం దిగుమతులపైనే ఖర్చు చేసింది. జెట్ ఇంజిన్లు, రాడార్ల వంటి హైటెక్ పరికరాలను భారత్ ఇప్పటికీ దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది.

ఇంకా, అధునాతన ఆయుధాల కోసం కూడా విదేశాలపై ఆధారపడుతోంది భారత్ దేశీయంగానూ రక్షణ రంగ ఉత్పత్తిని పెంచింది. 2014 - 15లో భారత్ రూ.46,429 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులను తయారుచేయగా, అది 2023 - 24 నాటికి 1.27 లక్షల కోట్లకు పెరిగింది.

# సాదాబైనామాలకు లైన్ క్లియర్

హైదరాబాద్, ఆగస్టు 30, సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. జీవో 112ను అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలగనుంది. రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం 2020లో నాటి బీఆర్ఎస్ సర్కార్? జీవో 112ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు కాగా? మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్నుంచి ఈ ప్రక్రియపై విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఎత్తివేస్తూ మంగళవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

సాదాబైనామాల క్రమబద్ధీకరణ - ముఖ్యమైన అంశాలు

చాలా ఏళ్ల క్రితం లేదా పూర్వపు రోజుల్లో కొందరు ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పందాలు రాసుకునేవారు. దానిపై సంతకాలు మాత్రమే ఉండాలి. వీటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధికారికంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా ఉండవు. వీటినే సాదాబైనామాలు అంటారు.

ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి పలు రకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి అంశాలపై దృష్టిపెట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణను తెరపైకి తీసుకొచ్చింది. ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించాలని నిర్ణయించింది.

2014 జూన్ 2వ తేదీ ముందు వరకున్న సాదాబైనామా కొనుగోళ్లను 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా క్రమబద్ధీకరించింది. అప్పట్లో 12.64 లక్షల దరఖాస్తులు అందాయి. వెరిఫికేషన్ తర్వాత 6 లక్షలకుపైగా దరఖాస్తులకు ఆమోదముద్ర పడింది. ఇక సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం మరోసారి అంటే,,, 2020 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జీవో 112ను ఇచ్చింది. 2020 లో ప్రభుత్వం విధించిన గడువులోగా 9 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి.

నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో 112ను సవాల్ చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. పిల్ పై విచారించిన న్యాయస్థానం? ధరణి చట్టంలో నిబంధన లేకుండా క్రమబద్ధీకరణ చేపట్టడం సరికాదంటూ 2020 నవంబరు 11న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి సాదాబైనామాల ప్రక్రియకు బ్రేక్ పడగా? విచారణ కొనసాగుతూ వచ్చింది.

ఆర్వోఆర్ చట్టం- 1971 రద్ద కావటంతో పాటు కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున ఈ స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.

ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ?. 2014కు ముందు 12 ఏళ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వాదించారు. ప్రస్తుతం కొత్తగా భూ భారతి చట్టం తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏళ్లపాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం? గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలిగినట్లు అయింది.

ఈ తీర్పుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పందించారు. ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని చెప్పారు. సన్న, మధ్య తరగతి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచామని చెప్పారు. సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# టీఆర్ నెంబర్ తో చలాన్లకు చెక్

నిజామాబాద్, ఆగస్టు 30, తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు. తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు. కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు. పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

# బురద రాజకీయం షురూ..

హైదరాబాద్, ఆగస్టు 30, తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా క్లౌడ్ బరస్ట్ జరిగింది. మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాలు బాగా ఎఫెక్ట్ అయ్యాయి. అయితే నేతలు వరదలోనూ రాజకీయాలను వెతుక్కుంటున్నారు. ప్రభుత్వ వైఫల్యమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలు రాజకీయ పరమైనవేనని చెప్పాలి. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ అడ్డుకోలేరు. అందులోనూ జలప్రళయాన్ని ఎవరూ ఆపలేరు. అధికారంలో కాంగ్రెస్ ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ ఉన్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టాలంటే అందుకు అనువైన పరిస్థితులుండాలి. రాజకీయ నేతలు ఎవరూ సహాయక చర్యల్లో పాల్గొనరు. వాళ్లు కేవలం ఆదేశాలు జారీ చేయడం మాత్రమే.. కానీ వరదల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమేనని గుర్తుంచుకోవాలి. కానీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మెరుపు వరదలు వెళ్లిపోయాయి. అయితే భారీగా పంట నష్టం జరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఒడిశా వద్ద తీరం దాటడంతో కొంత ఊపిరిపీల్చుకున్నట్లయింది. జాతీయ రహదారులే కొట్టుకుపోయాయి. రైల్వే ట్రాక్ కూడా దెబ్బతినింది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయాలు మానుకుని బాధితులకు అవసరమైన మేరకు సాయం అందించాల్సిన పరిస్థితుల్లో పార్టీ నేతల రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు ఏవగింపును కలిగిస్తున్నాయంటున్నారు. .. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ గోదావరి ఉప్పొంగి భద్రాచలం నీటమునిగింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కూడా చాలా ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. నాడు కూడా రాజకీయ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రులు వరద తగ్గిన తర్వాత మాత్రమే ఆ ప్రాంతాల్లో పర్యటించగలిగారు. వారికి భరోసా ఇవ్వగలిగారు. ఇప్పుడైనా జరిగిన పంట నష్టం అంచనా వేసిన తర్వాత రైతులందరికీ సాయం చేయాలని, నష్ట పరిహారం అందించాలని విపక్షాలు కోరడంలో తప్పులేదు. అంతేకాని భారీ వర్షం కురుస్తున్న సమయంలోనే ప్రభుత్వ వైఫల్యం అంటూ ఎక్స్ లో పోస్టులు పెట్టడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార, విపక్ష పార్టీలు వరదలపై రాజకీయ విమర్శలు మానుకుని బాధితులకు తక్షణ సాయం అందించడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

## ఆదుకుంటున్న ఆశ్రయ ఆకృతి

హైదరాబాద్, ఆగస్టు 30, సమాజంలో వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పనిచేస్తున్నాయి. అయితే, వారికి అవసరమైన వైద్యం వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న ఆప్టమ్ ఇండియా సంస్థ సహకారంతో ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ప్రారంభించింది. అన్ని అత్యాధునిక సదుపాయాలతో ఉన్న ఈ క్లినిక్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాల గడప వద్దకే వెళ్లి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలను అందించనుంది. ఈ మొబైల్ క్లినిక్ ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, వినికిడి పరీక్షలు, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం వంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ వినూత్న కార్యక్రమం వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషించనుంది. ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు, ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పేదలు, అవసరం ఉన్నవారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. అలాగే, నిపుణులైన ఈఎన్‌టి వైద్యుల నుంచి సలహాలు, సూచనలు పొందవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన డి.పి.కె. బాబు “ఒక చిన్నారి వినికిడి శక్తిని పొందినప్పుడు వారి ప్రపంచమే ఎలా మారిపోతుందో ఆశ్రయ ఆకృతిలో మేం చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాల కోసం కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ ఆప్టమ్ ఇండియాతో కలిసి ఈ కలను నిజం చేయడానికి హృదయపూర్వకమైన అడుగు. మా లక్ష్యం కేవలం వినికిడి సమస్యలను గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, వారికి ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకురావడమే” అని అన్నారు. ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ, “అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిపై మాకు నమ్మకం ఉంది. మా ‘ఇన్ ఇండియా, ఫర్ ఇండియా’ అనే నినాదంతో, మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా, దాదాపు పది లక్షల మందికి పరోక్షంగా సేవలు అందించగలిగాం. ఆశ్రయ ఆకృతితో మా భాగస్వామ్యం ఈ లక్ష్యానికి నిదర్శనం. మా సహకారంతో హైదరాబాద్‌లోని ప్రజలకు మరింత వినికిడి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఈ మొబైల్ క్లినిక్‌తో ఆ సేవలు సమీప జిల్లాలకు కూడా విస్తరించనున్నాయి. ఇది మా సమిష్టి ప్రభావాన్ని పెంచే ఒక ముఖ్యమైన మైలురాయి” అని పేర్కొన్నారు.

## చెన్నంపల్లె గ్రామంలో పోలీసుల అరాచకం

అనంతపురం ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలపై పోలీసులు దాడులు చేసారు. ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి దూరి మహిళలను మగ పోలీసులు చితకబాదారు. దాంతో బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దళితవాడ గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులపై రంగులు పడ్డాయని దళితులపై పోలీసులు మండిపడ్డారు. దళితుల ఇళ్ళలోకి దూరి మహిళలని చూడకుండా విచక్షణా రహితంగా చితకబాదారు. బీడియో తీస్తుండగా ఫోన్ లాక్కుని రిపోర్టర్ ను కూడా బుక్కరాయ సముద్రం పోలీసులు చితకబాదారు

## టపాసులు పేలి చిన్నారులకు గాయాలు

నెల్లూరు ఉదయగిరి మండలం అప్పసముద్రం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి, టపాసులను పేల్చడంతో అదే వైపు నిమర్జనంకు వెళ్తున్న అప్పసముద్రం వినాయకుడిని తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్ లో నిప్పు రవ్వలు పడడంతో ఆ ట్రాక్టర్ ఉన్న టపాసులు పేలడంతో 10 మందికి గాయాలయ్యాయి. వారిలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిలో నలుగురిని వింజమూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మరో నలుగురిని ఆత్మకూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయా వైద్యశాలలో గాయాలైన వారికి వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పిటల్ కి చేరుకొని విచారిస్తున్నారు.

### అట్టుడికి పోతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం

నెల్లూరు రూరల్ కార్యాలయానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులు భారీగా చేరుకున్నారు. దాంతో మరోసారి ఎన్నికల హడావుడి తలపించింది. రౌడీ మూకలుకు కొమ్ము కాస్తున్న నెల్లూరు జిల్లా ఎస్పీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అక్కడ అసలు ఏమి జరుగుతుందో అని తీవ్ర గందర గోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్నివేల మంది రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం కు చేరుకున్నారు.

# కర్ణాటక-తెలంగాణ మధ్య మరో ట్రైన్

హైదరాబాద్, ఆగస్టు 30, దేశంలో కొత్తగా నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. దీని ద్వారా భారతీయ రైల్వే లైన్లలో కొత్తగా 565 కిలోమీటర్లు చేరనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది. కనెక్టివిటీ, సరుకు రవాణా, ప్రాంతీయ అభివృద్ధిని పెంచే లక్ష్యంతో సుమారు రూ.12,328 కోట్ల విలువైన నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో ఒక కొత్త రైలు మార్గం రానుంది. కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాంలలో మల్టీ-ట్రాకింగ్ పనులు ఉన్నాయి.గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని దేశల్పర్?హాజిపిర్?లూనా, వాయోర్?లఖ్‌పత్ రైలు మార్గం మారుమూల ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. రూ.2,526 కోట్ల అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్ గుజరాత్‌లోని రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కి.మీ, 164 ట్రాక్ కి.మీలుగా వస్తుంది. ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణాను సులభతరం చేయడమే కాకుండా, రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా, కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటలకు కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటకానికి పెద్ద ఊపునిస్తుంది. మొత్తం 13 కొత్త స్టేషన్లు ఈ ప్రాజెక్టులో భాగంగా వస్తాయి. దీని వలన 866 గ్రామాలు, దాదాపు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.ఇక కర్ణాటక-తెలంగాణ రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు రాష్ట్రాల్లో రూ.5,012 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్?వాడి వరకు మూడో, నాల్గో లైన్ ప్రాజెక్టును కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ 173 కి.మీ మార్గం ఐదు సంవత్సరాలలో పూర్తవుతుంది.బీహార్‌లో 53 కి.మీ. విస్తరించి రూ.,156 కోట్ల వ్యయంతో భాగల్పూర్?జమాల్‌పూర్ మూడో లైన్ ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలలో పూర్తవుతుంది. అస్సాంలో రూ.3,634 కోట్ల వ్యయంతో 194 కి.మీ.లను కవర్ చేసే ఫుర్కేటింగ్?న్యూ టిన్సుకియా డబ్లింగ్ ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్లాన్ ఉంది.ఈ ప్రాజెక్టులు కలిసి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 565 రూట్ కిలోమీటర్లను కొత్తగా వస్తాయి. ఈ కొత్త ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రయాణికుల, సరుకు రవాణా సేవలను మెరుగుపరుస్తుంది. ఇది బొగ్గు, సిమెంట్, ఉక్కు, కంటైనర్లు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్స్ తరలింపుకు కూడా సపోర్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టులు ఏటా అదనంగా 68 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించగలవని అంచనా.

# సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్...

హైదరాబాద్, ఆగస్టు 30, తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమీషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు.

మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే..

పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమీషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమీషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమీషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమీషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కబ్జాకు గురవుతున్న కార్పొరేషన్ భూములు

హైదరాబాద్, ఆగస్టు 30, రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే తాటికాయ అంత అక్షరాలతో గతంలో బోర్డులు పాతిన చోటనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఆ స్థలాల్లో నిర్మాణాలకు యథేచ్ఛగా అధికారులు అనుమతులు జారీచేయడం కోసమెరుపు. ఇలా రూ.300 కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు అంచనా. ఏ పార్టీ అధికారం ఉంటే ఆ జెండా కింద పనిచేస్తున్న తాజా, మాజీ నేతలే అసలు పాత్రధారులు, సూత్రధారులని స్థానికులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బడంగ పేట్ కార్పొరేషన్ ప్రస్తుతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటి. ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో కార్పొరేషన్ గా ప్రస్తుతం పేరుగాంచింది. కార్పొరేషన్ కు ఇరువైపులా ఆదిభట్ల, తుర్కయంజాల్, జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీ లు, మీర్ పేట్ కార్పొరేషన్ తో పాటు హస్తినాపురం, బీఎన్ రెడ్డి, వనస్థలిపురం, రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి.గతంలో సరూర్ నగర్ మండలంలో తొమ్మిది పంచాయతీలు నాదర్ గుల్, కుర్మలగూడ, అల్మాస్‌గూడ, గుర్రంగూడ, మామిడిపల్లి, బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్, సుల్తాన్ పూర్, బాలాపూర్ అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం బాలాపూర్ మండలం పరిధిలో కార్పొరేషన్ ఉంది. సమీపంలోనే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫ్యూచర్ సిటీ,జిల్లా కలెక్టర్ కార్యాలయం, టాటా ఎయిర్ స్పేస్, టీసీఎస్ లాంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కంపెనీలు, పలు విద్యాసంస్థలు, వృత్తి విద్యాకేంద్రాలు, ప్రముఖ కార్పొరేట్ దవాఖానాలు, అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి.దీంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. 2013లో అన్ని పంచాయతీలను కలిపి ప్రభుత్వం బడంగ్పేట్ నగర పంచాయతీని ఏర్పాటు చేసింది. అప్పటినుంచి ప్రాంత అభివృద్ధికి బీజం పడిందనే చెప్పవచ్చు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అనంతరం నగరపంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీ,కార్పొరేషన్ గా రూపాంతరం చెందింది. బడంగ్పేట్ కార్పొరేషన్ లో 32 డివిజన్లు ఉండగా 300కు పైగా కాలనీల లో దాదాపుగా 2 లక్షల పైగా జనాభా ఉంది. దీంతో ఈ ప్రాంతమంతా నలువైపులుగా శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోవడం తో ఇక్కడ రియల్ వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరజిల్లుతుంది. కార్పొరేషన్ లో గజం స్థలం ప్రాంతం బట్టి రూ.50వేల నుంచి రూ.లక్షకు పైగానే ధర పలుకుతుండటంతో అక్రమార్కుల కన్ను కార్పొరేషన్ లోని ప్రభుత్వ స్థలాల పై పడింది. తాజా మాజీలు, అధికార పలుకుబడి ఉన్న వాళ్లంతా తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి యథేచ్ఛగా పార్కు స్థలాలను చెరబట్టి రియల్ వ్యాపారాలకు తెరలేపుతున్నారు. పదేళ్ల నుంచి కార్పొరేషన్ 70వేల గజాలకు పైగా పార్క్ స్థలాలు అన్యాకాంతమయ్యాయి అంటే అతిశ యోక్తి కాదు. వాటి విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.300కోట్లకు పైగా ఉండటం గమనార్హం. ఇందులో విచిత్రం ఏమిటంటే కంచె చేను మేస్తే అనే చందంగా అధికారులు అక్రమార్కులకు ఉతమిస్తూ వారి అక్రమాలకు వంత పాడటం విశేషం. ప్రభుత్వ అనుమతితో వెంచర్లు విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీ హాల్లో నిర్మిస్తే నిర్మాణదారులు నిబంధన ప్రకారం ప్రజాప్రయోజనాల కింద 10శాతం భూమిని పంచాయతీ, మున్సిపాలిటీ,కార్పొరేషన్ పేరిటా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అట్టి స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని భవిష్యత్తులో ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పార్కులు, కమ్యూనిటీ కేంద్రాలు,వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారు. అయితే బడంగ్ పేట కార్పొరేషన్ లో ప్రజా అవసరాలకు వదిలిన ఓపెన్ ల్యాండ్ అంతా భూతద్దం పెట్టి వెతికిన అంగుళం జాగా కూడా కనపడదు.ఆ జాగా అంతా ప్రస్తుతం కాగితాలకు మీదనే ఉంది....క్షేత్రస్థాయిలో చూస్తే అట్టి ఓపెన్ ల్యాండ్ అంతా నిర్మాణాలను వెలిశాయి.

ప్రజా అవసరాలకు వదిలిన 10శాతం భూములను రియల్ మాఫియా కబంధహస్తాల్లో చేరాయి. కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో ప్లాట్లు కొని ఇల్లు నిర్మించుకున్న కాలనీవాసులు అన్యకాంతమైన 10శాతం పార్కు స్థలాల కబ్జాలను కాపాడాలని అధికారులకు మొరపెట్టుకుంటే.... కార్పొరేషన్ అధికారులే వారి వైపు జాలిగా చూస్తూ వింత సమాధానాలు చెబుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ లో ఆక్రమించుకున్న పార్కు స్థలాల మార్కెట్ విలువ రూ.300 కోట్లపై మాటే ఉంటుందని అధికారుల అంచనా వేస్తున్నారు.

# బీబీనగర్ పెద్ద చెరువును పరిశీలించిన రాచకొండ సీపీ

బీబీనగర్ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం నాడు బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించి గణేష్ నిమజ్జణ ఏర్పాట్లను పరిశీలించారు. తరువాత నిమజ్జణ ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు అక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం
## బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**ఆగస్టు 30, 2025 ప్రజాబలం ప్రతినిధి: నిర్మల్:-** జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.

ఈ సందర్భనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




గణేశ్ నవరాత్రులు సందర్భంగా జిల్లా కేంద్రం లోని కుమార్ జనతా గణేష్ మండల్, రిమ్స్ పక్కన గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా దంపతులు.

# ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం విద్యార్థులకు కలెక్టర్ సందేశం




**అదిలాబాద్ జిల్లా శనివారం ప్రజాబలం ప్రతినిధి:** బోరజ్ మండలం, గిమ్మా ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం లో భాగంగా శనివారం గిమ్మ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యపరమైన అలవాట్లు చిన్న వయసులోనే అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

“మానసిక, శారీరక ఆరోగ్యం మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి,” అని తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు .

ఈ సందర్భంగా ఈ రోజు టాపిక్ వ్యక్తిత్వ మానసిక వికాసానికి ప్రాధాన్యత లో భాగంగా ఆరోగ్యపరంగానే కాదు, వ్యక్తిత్వ వికాసం , మానసిక వికాసం కూడా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

“విద్యార్థులు పాఠశాలలో అభ్యాసించే ప్రతి విషయం, వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవకాశంగా మారాలన్నారు. సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, సామూహిక వ్యవహార శైలి వంటి అంశాలు మానసిక వికాసానికి మార్గం వేస్తాయి,” అని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యంపై ప్రదర్శనలు నిర్వహించగా, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసాలు, చర్చలు చేపట్టారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మజ, రిసోర్స్ పర్సన్ అజయ్, ఉపాధ్యాయులు,, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు

**నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు... నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు**
**కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు**
**కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను**
**రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు**
**పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం**
**నదుల అనుసంధానంతో కలిగే లాభాలను తెలంగాణ నేతలు అర్థం చేసుకోవాలి**
**స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... వారినీ ఆదుకుంటాం**
**8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా**
**కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి**
**2014-19 మధ్య కాలం నాటి అసెంబ్లీలో జరిగిన చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు**



కుప్పం, ఆగస్టు 29: "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహరతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహరతి అందించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పంచి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమసముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం**

"ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. సీమలో పశువులను బతికించుకోవడానికి రైళ్లలో నీళ్లను తెప్పించిన పరిస్థితి నాడు ఉండేది. వేరుశనగ పంట వేస్తే కనీసం విత్తనాల ఖర్చు కూడా వచ్చేది కాదు. సీమలో ఇలాంటి పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను.' 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది... కృష్ణమ్మ తరలి వచ్చింది. 2014-19 మధ్య సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఎన్నికల ముందు గేట్లతో సెట్టింగులు వేసి డ్రామాలాడారు. నీళ్లు కూడా బయట నుంచి తెచ్చి వదిలారు. వారు విమానం ఎక్కేలోగానే ఆ నీరు ఇంకిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాలు సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట. నేను వెళ్లేలోగా నీరు ఇంకిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది." అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీకి నీటి విలువ తెలుసు**

"నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార-పెన్నా నదుల అనుసంధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు శాశ్వతంగా కరవు అనేదే ఉండదు. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నీటి నిర్వహణపైనే దృష్టి పెట్టాను. నీరు-మీరు, నీరు-చెట్టు, చెక్ డ్యాములు, సాగు నీటి సంఘాలు, వాటర్ షెడ్లు అంటూ నీటి నిర్వహణ కోసం ప్రయత్నించాను. పరుగెత్తే నీటిని నడిపించాలి... నడిచే నీటిని నిలపాలనే సూత్రంతో పనిచేశాను. కుప్పం సహా సీమలోని ప్రతి చెరువునూ నింపుతాం. చెరువులను నింపితే... వర్షాభావ పరిస్థితులు వచ్చినా తట్టుకోగలం" అని సీఎం అన్నారు.

**రాక్షసుల్లా అడ్డు పడుతున్నారు**

"రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తుంటే... కొందరు రాక్షసుల్లా అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రతి మంచి పనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు.

చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలి. మొన్నటి ఎన్నికల్లో సీమ ప్రజలు 52 సీట్లకు గాను వాళ్లకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినా వారికి బుద్ధి రాలేదు. ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న వైసీపీ విషవృక్షంలా తయారైంది. తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే వారి కుట్రలకు కాలం చెల్లింది. ప్రజలు చైతన్యంతో కుట్రలు బద్దలు కొడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పంలో తెలుగుదేశాన్నే గెలిపిస్తున్నారు.

ప్రశాంతంగా ఉన్న కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించారు. రప్పా రప్పా రాజకీయం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో రప్పా రప్పా రాజకీయం ఎలా ఉంటుందో... ప్రజలే వారికి చూపించారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా... ఇబ్బందులు సృష్టించినా.. అభివృద్ధి చేస్తున్నాం.. సంక్షేమమూ చేపడుతున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఆటో డ్రైవర్లకూ అండగా ఉంటాం**

"ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని కూడా ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్మెంట్ చేపడుతున్నాం. కుప్పం నుంచి కూడా 50 మంది టీచర్లు ఎంపికయ్యారు. కుప్పం నియోజకవర్గానికి ఒకప్పుడు టీచర్లే వచ్చే వారు కారు.. ట్రాన్సఫర్లు చేయించుకుని వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడు కుప్పం యువతీ, యువకులే టీచర్లయ్యారు. తల్లికి వందనం అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటున్నాం. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. పెన్షన్లు ఇస్తున్నాం. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ పాలన చేస్తున్నాం. కుప్పానికి 12 పరిశ్రమలు వచ్చాయి.

రూ.3908 కోట్లు పెట్టుబడులు, 15600 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 26581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది.

ఐ-ఫోన్ ఛాసిస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్టును ప్రారంభించబోతోంది. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోని టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను." అని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల, చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**కుప్పంలో సీఎం పర్యటన సైడ్ లెట్స్**

చంద్రబాబు జలహరతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60కు పైగా ప్రాంతాల్లో జలహారతులు కుప్పం ప్రజలు ఇచ్చారు. కుప్పంలోని తన నివాసం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించారు.

మహళలు, రైతులతో కలిసి స్త్రీ శక్తి బస్సులో సీఎం వెళ్లారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించారు.

స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.... తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు.

నాడు ప్రతి నియోజకవర్గానికి నీళ్లిస్తామని సభలో చంద్రబాబు ప్రకటించిన వీడియోను పొందుపరిచారు. జగన్ అడ్డంగా పడుకున్నా... నీళ్లిచ్చి తీరతామంటూ నాడు సభలో నాడు చంద్రబాబు స్పష్టం చేస్తూ ప్రకటన వీడియో చూసిన సభికులు చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా వైసీపీ తీరును సభలో సీఎం ఎండగట్టారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించి.. కృష్ణా జలాలను సీమకు తీసుకువచ్చే ప్రయత్నం చేశామని నాడు సభలో జరిగిన చర్చను చంద్రబాబు వివరించారు. పట్టిసీమకు అడ్డుపడే ప్రయత్నం చేశారని వైసీపీ తీరును చంద్రబాబు దుయ్యబట్టారు. 2019 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల సీమకు నీరు చేరలేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి సందర్శించారు. రిజర్వాయర్లల్లో నీరు ఏ విధంగా నింపుతున్నాం.. ప్రవాహాలు వస్తున్న తీరును జనానికి అర్థమయ్యేలా సీసీ కెమెరాల ద్వారా లైవులో చూపించే ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నీటి విలువ, ఇరిగేషన్ కోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే అంశాలను, ఎన్ని రోజుల్లో నీటిని తరలించామనే విషయాలను వివరిస్తూ లైవ్ డెమానిస్ట్రేషన్ ఇవ్వాలని సీఎం సూచించారు. హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్ ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.

**కుప్పం అభివృద్ధికి ఎంవోయూలు**

కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో 6 ఎంఓయూలు చేసుకున్నారు.

కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్- ఐటీసీతో ఒప్పందం

వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్ల పాటు నిర్వహించేలా ఒప్పందం

కుప్పంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం

కుప్పం నియోజకవర్గంలో 10వేల మంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటంతో పాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ

కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఎంఓయూ

రూ.1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును ఉత్పత్తి చేయనున్న కింగ్స్ వుడ్ సంస్థ

ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు

కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసిన పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్

రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70 నుంచి 100 శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను తయారు చేయనున్న పయనీర్ యాంప్స్ లిమిటెడ్

మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్న పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్

బెంగుళురుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం

మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం అవగాహనా ఒప్పందం చేసుకున్న ఎత్రెయాల్

రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు

అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం

రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించిన రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ


మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్

# ఏ రంగంలోనైనా నెంబర్.1 బాలయ్యే!

## సేవా తత్పరతలో భోళా శంకరుడు
## వరల్డ్ బుక్ హీరో బాలకృష్ణ సత్కార సభలో మంత్రి లోకేష్






హైదరాబాద్: చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా హీరో నందమూరి బాలకృష్ణ వలనే సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన బాలకృష్ణకు హైదరాబాద్ లోని ఒక హొటల్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 50 ఇయర్స్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పొలిటిక్స్ ఎందులోనైనా బాలయ్య నంబర్ 1. విశ్వవిఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి తరువాత రాజకీయాల్లో హ్యాట్రిక్ సాధించిన ఒకే ఒక్క మాస్ మహారాజ్ బాలయ్య. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మాస్ మహారాజ్ కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు. 1974లో తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం అఖండ 2 వరకూ వచ్చింది. అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్య కు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేశారు. 100 రోజులు కాదు 1000 రోజులు ఆడిన సినిమాలు ఉన్నాయి.

**ఏదైనా బాలయ్యకే సాధ్యం**

ఎవరైనా ఒక జానర్ లో సక్సెస్ అవుతారు. కానీ అన్ని జానర్స్ లో సినిమాలు తీసి ముద్ర వేసిన కథానాయకుడు బాలయ్య. పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్.. ఇలా పాత్ర ఏదైనా బాలయ్య కే సాధ్యం. గౌతమీ పుత్రశాతకర్ణి అని మీసం మెలేసినా ....అఖండ అని గర్జించినా బాలయ్యకే చెల్లింది. రాముడు, కృష్ణుడులో మనకు తెలిసిన రూపం నందమూరి తారక రామారావు గారిది. మళ్లీ అంతటి చూడచక్కని రూపం, నట విశ్వరూపం బాలయ్య బాబుదే. శ్రీరామ రాజ్యం చిత్రంతో మళ్లీ మనందరికీ మరోసారి ఎన్టీఆర్ని గుర్తుకు తెచ్చారు.

**ఓటిటి లోనూ బాలయ్యే మేటి**

బాలయ్య నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో. తన సినిమానే కాదు...సినిమా పరిశ్రమ కూడా బాగుండాలి అని భావించే నిజమైన హీరో. ఇప్పుడు ఓటీటీ వంతు వచ్చింది. బాలయ్య అక్కడా దుమ్ము రేపుతున్నారు. బాలయ్య షో చేస్తే రేటింగ్స్ రాకెట్లా దూసుకెళ్తున్నాయి. ప్రేక్షకులకు అద్వితీయ వినోదాన్ని అందించారు. బాలయ్య అడుగు పెడితే ఎక్కడైనా అన్ స్టాపబుల్ అని ఆయన చేసిన రియాలిటీ షోనే నిదర్శనం. అన్ స్టాపబుల్ తో బాలయ్య ఓటీటీలో కూడా సత్తా చాటారు. మూడు నంది అవార్డులు, సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులు వచ్చాయి.

**బాలయ్య భోళా శంకరుడు**

బాలయ్య అంటే భోలా శంకరుడు. స్వచ్ఛమైన మనసు బాలయ్యది. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతాడు. దాపరికం లేదు... ముందొకమాట..వెనుక ఒకమాట ఉండదు. అదీ బాలయ్య స్టైల్. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు సాయంలో ముందుంటారు. 2009 కృష్ణా వరదల్లో ముందుకు వచ్చి సాయం చేశారు. కరోనా సమయంలో ధైర్యంగా అఖండ సినిమా పూర్తి చేసి ఇండస్ట్రీలో ధైర్యాన్ని నింపారు. ఆ సమయంలో ఏపి, తెలంగాణ ప్రభుత్వాలకు రూ.50 లక్షల చొప్పున సాయం చేశారు. మరో రూ.25 లక్షలు కరోనా విపత్తు సహాయం కోసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్, సినీనటి జయసుధ, పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్య మతస్తులచే ఆలయ అభివృద్ధి పనులు చేయించడం సరికాదు

### పాదరక్షలతో ఆలయంలో తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### కాంట్రాక్టర్ టెండర్ ని రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలి

### ఆలయ ఈఓకి వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



**వేములవాడ -30 (ప్రజా బలం దినపత్రిక)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి లో భాగంగా భీమేశ్వర ఆలయ అభివృద్ధి పనులు అన్య మతస్తులచే చేయించడం సరి కాదని పట్టణ బిజెపి నాయకులు శనివారం రోజున ఆలయ ఈవో రమాదేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా భీమేశ్వర ఆలయ అభివృద్ధి పనులు సాగుతున్న తరుణంలో ఆలయ లో అన్య మతస్తులచే చెప్పులు వేసుకుని లోపట పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, ఆ కాంట్రాక్టర్ టెండర్ ని రద్దు చేసి వేరే కాంట్రాక్టర్ కి అప్పగించాలని అలాగే భీమేశ్వరాలయం మాదిరిగానే రాజన్న ఆలయం కూడా డెవలప్మెంట్ లో భాగంగా దర్శనాలు నిలిపివేయకుండా చూడాలని ఆలయ ఈవో రమాదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్

## న్యాయవృత్తి భవిష్యత్తు నిపుణులను తీర్చిదిద్దడంలో మ్యూట్ కోర్ట్ పోటీల ప్రాముఖ్యత ఎంతగానో దోహదపడతాయి

### తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఆగస్టు 29, 2025: శ్రీ ఎన్. జె. యసస్వి మెమోరియల్ 10వ మ్యూట్ కోర్ట్ పోటీ - 2025 ఆగస్టు 29, 2025న ఐసిఎఫ్ఎఐ లా స్కూల్, ఐఎఫ్‌హెచ్ఈ, హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 37 ప్రముఖ న్యాయ






కళాశాలలు ఈ పోటీలో పాల్గొనడం వలన ఇది జాతీయ స్థాయిలోని అత్యంత ప్రతిష్టాత్మక మ్యూట్ కోర్ట్ పోటీలలో ఒకటిగా నిలిచింది.

ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు నందికొండ ప్రధాన అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తన ఉపన్యాసంలో, న్యాయవృత్తి భవిష్యత్తు నిపుణులను తీర్చిదిద్దడంలో మ్యూట్ కోర్ట్ పోటీల ప్రాముఖ్యతను, అవి వాదన నైపుణ్యాలు మరియు న్యాయ అవగాహన పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

ప్రొఫెసర్ (డా.) పుజారి రవిశేఖరరాజు, డైరెక్టర్, ఐసిఎఫ్ఎఐ లా స్కూల్, అధ్యక్షీయ ప్రసంగంలో శ్రీ ఎన్. జె. యసస్వి వారసత్వాన్ని స్మరించుకుంటూ, సిద్ధాంతాన్ని ప్రాక్టికల్ లెర్నింగ్‌తో అనుసంధానించడంలో మ్యూట్ కోర్ట్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని హైలైట్ చేశారు.

ఈ సందర్భంగా డా. టి. హిమవతి, కోఆర్డినేటర్, మ్యూట్ కోర్ట్ సొసైటీ మరియు డా. కర్వాలే సదానంద ఆనంత్రావ్, కో-కోఆర్డినేటర్, మ్యూట్ కోర్ట్ సొసైటీ, పాల్గొన్న వారిని ఆహ్వానించారు. అలాగే విద్యార్థి నిర్వాహక బృందాన్ని ప్రాతినిధ్యం వహించిన శుభమ్ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో సహకరించారు. ఈ పోటీ ఆగస్టు 31, 2025 వరకు కొనసాగుతుంది. ఇందులో పాల్గొన్న అభ్యాసక న్యాయవాదులు తమ పరిశోధన, విశ్లేషణా మరియు వాదన నైపుణ్యాలను ప్రదర్శించే వేదికగా ఇది నిలుస్తుంది

## వీరాభిమానిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్ మెగాస్టార్ చిరంజీవి రాజేశ్వరి అనే మహిళా వీరాభిమానిని కలిశారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఆమె చిరును కలిసేందుకు అక్కడి నుంచి సైకిల్ తొక్కుకుంటూ హైదరాబాద్ కు వచ్చారు. సైకిల్పై అంత దూరం నుంచి వచ్చారని తెలిసి ఆశ్చర్య పోయిన చిరంజీవి రాజేశ్వరికి ఓ చీరను బహుమతిగా ఇవ్వడంతో పాటు పిల్లల చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో ఆమె ఎమోషనలై కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతకుముందు ఆమె చిరంజీవికి రాఖీ కట్టారు.

### ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు అందజేసారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాల వంటివారని,ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు.డబ్బులు లేక విద్య ఆపవద్దని,నేను కూడా పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నాని, లక్ష్యం బలంగా ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, అందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ అని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకొని మనకు పాఠాలు బోధిస్తారని,వారి మార్గదర్శకత్వంలో చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో మంచి స్థితికి చేరుకోవాలని, చదువు కోసం,పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎప్పుడైనా నన్ను కలవచ్చని తెలిపారు.

## ఫ్లైఓవర్ పనులతో గుట్టలో ట్రాఫిక్ డైవర్షన్




**యాదగిరిగుట్ట, ఆగస్టు 30ప్రజాబలం ప్రతినిధి:** యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు, మండల ప్రజలకు పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్ పై ట్రాఫిక్ పోలీసులు పలు సూచనలు చేశారు. పట్టణం గుండా కొండపైకి వెళ్లడానికి అసంపూర్తి గా ఉన్న ఫ్లై ఓవర్ పనులు తీరిగి ప్రారంభమవుతున్న సందర్భంగా రాచకొండ ట్రాఫిక్ పోలీసులు ఈ సూచనలు చేశారు . తుర్కపల్లి, మల్లాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రజలు పాత వాసవి సత్రం నుండి దేవస్థాన తులసి సత్రం మీదుగా వెళ్లి ...రెడ్డి సత్రం దగ్గర తుర్కపల్లి మెయిన్ రోడ్ వెళ్ళాలి. తుర్కపల్లి, మల్లాపూర్ నుండి వచ్చే ప్రజలు యాదవ ఋషి సర్కిల్ నుండి గరుడ సర్కిల్ మీదుగా పాదాలవైపు రావలసి ఉంటుంది.. భారీ వాహనాలు అనగా స్కూల్ బస్సులు, లారీలు, ఆర్టీసీ బస్సులకు పాదాల నుండి యాదవ్ రిషి సర్కిల్ వరకు భారీ వాహనాలకు అనుమతి లేదు. అట్టి వాహనాలు పాదాల నుండి గరుడ సర్కిల్ మీదుగా యాదవ ఋషి సర్కిల్ గుండా మల్లాపూర్,తుర్కపల్లి రావడానికి మరియూ పోవడానికి ఈ మార్గం సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులు సూచించిన విధంగా వెళ్ళాలి .ఆపోజిట్ లో వచ్చి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ట్రాఫిక్ పోలీస్ లు విజ్ఞప్తి చేశారు.

## పల్లె ప్రజలకు మెరుగైన చికిత్సలు

### గౌరాయపల్లి పల్లె దవాఖానలో కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ

### గౌరాయపల్లి అంగన్వాడి లోనూ ఆకస్మిక తనిఖీ



**యాదగిరిగుట్ట, ఆగస్టు 30ప్రజాబలం ప్రతినిధి:**పల్లెల్లో నివసించే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు.శనివారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లెలో నివసించే ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, టీకాలు వేయడం జరుగుతుందా? అని ఆరాతీశారు.గ్రామంలో పారిశుద్ధ్యం పనులు సంబంధిత అధికారులు చేస్తున్నారా? అని కూడా ఆరా తీశారు. గ్రామాలలో మెడికల్ క్యాంపు లు చేశారా? ఏమైనా జ్వరాలు వచ్చాయా? అని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.ఈ దవాఖానా పరిధిలో గత నెలలో ఎన్ని ఈ డి డి లు వచ్చాయని, ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ లు జరిగాయని తెలుసుకున్నారు. పిల్లలకి టీకాలు తేదీల ప్రకారం వేయాలన్నారు.

గౌరాయపల్లి అంగన్వాడి లోనూ ఆకస్మిక తనిఖీ

గౌరాయపల్లి లో అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ఆ తర్వాత కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రము లో ఎంత మంది గర్భిణీలు స్త్రీలు, బాలింతలు , పిల్లలు ఉన్నారని ,అందరికీ మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను జాగ్రత్త గా చూసుకోవాలని, వాతావరణ మార్పుల వలన ఎవరికి అయిన జ్వరం , జలుబు లాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుట్ట దేవస్థానం ఈవోగా ఎస్.వెంకటరావు పునర్నియామకం



**యాదగిరిగుట్ట,ఆగస్టు 30 ప్రజాబలం ప్రతినిధి:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్య నిర్వాహనాధికారిగా ప్రస్తుత ఐఏఎస్ అధికారి వెంకట్రావు ను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి నియమించింది .ఈ నెల 31వ తేదీతో ఆయన పదవి విరమణ చేయనున్నారు. 2015 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన వెంకటరావు యాదగిరిగుట్ట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా... అదే విధంగా శిల్పారామం ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ మరియు కల్చరల్ సొసైటీ ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రగతి నగర్ కాలనీలోఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు



**మేడ్చల్ ఆగష్టు 30ప్రజాబలం ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రగతి నగర్ కాలనీలోఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ప్రగతి నగర్ కాలనీలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ప్రగతి నగర్ కాలనీలోని పెద్దలు శ్రీ కృష్ణ కిషోర్ మరియు నరసింహారెడ్డి, గంగానాయక %జుజ×ూ% బిఎంఎస్ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి ల ఆహ్వానం మేరకు గాలి సంపత్ యాదవ్ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ..వినాయక చవితి పర్వదినం నుండి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో మతసామరస్యం దైవభక్తి సమిష్టి తత్వం మరింతగా బలపడాలని సత్కార్యాలన్ని ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రతీ ఒక్కరి కుటుంబంలో విజయవంతం కావాలని గణనాధుని కృపాకటాక్షాలు ప్రతీ ఒక్కరిపైన ఉండాలని మీ లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఆ గణపయ్య మిమ్మల్ని అనుగ్రహించాలని ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లి విరిసేలా దీవించాలని ఆ విఘ్నేశ్వరుడిని మనసారా ప్రార్థిస్తున్నాను అని అన్నారు, తధానంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు,తదుపరి కాలనీవాసులు నూతన డైరీని బహుకరించారు, ఈ సందర్భంగా కాలనీవాసులందరికి శుభాభివందనములు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బిలకంటి ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, కాలనీవాసులు చిటుకల నరసింహారెడ్డి, ఒ. కృష్ణ కిషోర్, వెంకట్ ప్రసాద్, సంతోష్, విశ్వనాథ్, గంగా నాయక, ఆగస్త్యా ప్రైమస్ అపార్ట్మెంట్ మహిళా మణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాల దృష్ట్యా ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ గడువు పొడిగించాలి.

### ఎలక్షన్ కమిషన్ కు, ప్రభుత్వానికి పొలాస విజ్ఞప్తి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామపంచాయతీ కార్యాలయలలో సిద్ధంగా ఉన్న ఓటర్ జాబితా, ఓటర్ జాబితాలో అభ్యంతరాలకు ఆగస్టు 30 వరకు ఆఖరి తేదీ. తుది జాబితా సెప్టెంబర్ 2న ప్రకటన అని ప్రభుత్వం ప్రకటించింది. కుల గణన, బీసీ రిజర్వేషన్లు, ఆర్డినెన్స్ లతో పలు విమర్శలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం, జాబితా ప్రక్రియ షెడ్యూల్లో తొందరపడక మరింత గడువు పెంచాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని గ్రామపంచాయతీల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారుచేసి, జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాలలో అందుబాటులో ఉంచిన ఓటర్ జాబితాలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఇట్టి ఓటర్ జాబితాను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ప్రజలకు అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 తేదీ లోపల మండల పరిషత్ లో తెలియజేయాలని, పలు అభ్యంతరాలకు సంబంధించిన పారాలు మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉండునని, గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ మరియు పోలింగ్ కేంద్రాల తుది జాబితా సెప్టెంబర్ 2న ప్రచురించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడి చేసి, ఓటర్ల ప్రక్రియ షెడ్యూల్ ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తెలిపారు.

రాష్ట్రంలో బుధవారం రోజు నుండి కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లు తెగి, కల్వర్టులు కూలిపోయి, ప్రజల రవాణాకు, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, పంట పొలాలు నీట మునిగి, పశువులు మరణించి, చెరువులకు, కుంటలకు గండ్లు పడడమే కాకుండా, రవాణా వ్యవస్థ స్తంభించిపోయి, కూలిన విద్యుత్ స్తంభాలతో, దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లతో, కుప్పకూలున విద్యుత్ వ్యవస్థలో ప్రజలు ఉన్న సమయంలో వారికి అండగా ఉండవలసిన పార్టీల నేతలు ఓటర్ ప్రక్రియ షెడ్యూల్లో పాల్గొనడం ఇబ్బందికరంగా మారిన దృష్ట్యా, గ్రామీణ ప్రాంతాలలో వర్షాల వలన నష్టపోయిన ప్రజలు ఇంకా తేరుకోనందున, మళ్లీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల వల్ల, శనివారంతో ఓటర్ల అభ్యంతరాలకు గడువు ముగుస్తున్నందున, ఇట్టి గడువు ఏమాత్రం సరిపోలేదని మరింత గడువును పొడిగించి, ఓటర్ల ప్రక్రియ షెడ్యూల్ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి పోలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికే రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కుల గణన సర్వే శాస్త్రీయంగా, పారదర్శకంగా, సంపూర్ణంగా, ప్రతిష్టవంతంగా జరిగే లేదని, బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులు అమలులో, ఆర్డినెన్స్ అమల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలను దృష్టిలో ఉంచుకొని, ఆదరాబాదరగా కాకుండా మరికొంత గడువు కేటాయించి పటిష్టవంతంగా, సంపూర్ణంగా ఓటర్ల తుది జాబితాను, మార్పులు, చేర్పుల సవరణలను పకడ్బందీగా చేయాలని, అందుకుగాను మరింత గడువు పొడిగించాలని ఎలక్షన్ కమిషన్కు రాష్ట్ర ప్రభుత్వానికి నరేంద్ర విజ్ఞప్తి చేశారు.

## రాజన్న ఆలయంలో నూతన ఈవో గా బాధ్యతలు చేపట్టిన రమాదేవి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ యందు శనివారం రోజున ఆలయ నూతన ఈవోగా ఎల్. రమాదేవి పదవి బాధ్యతలు చేపట్టారు.

రమాదేవి ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో ఆమెకు స్వాగతం పలికారు. కళ్యాణమండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి శ్రావణ్ కుమార్ స్వామి వారి ప్రసాదం, మరియు స్వామి వారి చిత్రపటాన్ని ఈవో రమాదేవికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్ది సంతోష్, వి. వెంకట ప్రసాద్, ఎం. రాజేందర్ సీనియర్ అసిస్టెంట్, ఓ.భాస్కర్, బొడుసు మహేశ్ మరియు ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.

## అలరించిన సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30:**మందమర్రి పట్టణంలోని సింగరేణి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీ లో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ అలరించింది. అనంతరం విద్యార్థులు ఆట పాటతో ఎంతో సంతోషంగా ఉత్సాహంగా గడిపారు. జూనియర్ సీనియర్ లు తేడాలు లేకుండా ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆనందంగా సందడి చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలేజ్ డైరెక్టర్ హీరా లాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫ్రెషర్స్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్లు జూనియర్లు ఎలాంటి వివాదాలు లేకుండా అందరూ



కలిసి ఉండేలా పార్టీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ లు చేయకూడదని తమ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలని అప్పుడే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే జీవితాన్ని తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వేములవాడలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపిన బి ఆర్ఎస్ శ్రేణులు.

### వేములవాడ ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ పట్టణ ప్రజలకు మూలవాగు గంగమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో మూల వాగు జలకల సంతరించుకున్న సందర్భంలో, ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ పట్టణ శాఖ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మూలవాగులోని గంగమ్మ తల్లికి పూలు, పండ్లు, చీర, సారె అందజేసి, పసుపు, కుంకుమను గంగలో కలిపి అమ్మవారిని ఆశీర్వదించమని కోరుకున్నారు. ఈ సందర్భంగా జీవకోటికి ప్రాణాధారం మీరే కాబట్టి, అటు రైతాంగానికి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో విరజిల్లాలని నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిమశెట్టి విజయ్, వేములవాడ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, కందుల క్రాంతి కుమార్, కొండ కనకయ్య, నాయకులు నరాల దేవేందర్, ప్రసాద్ రావు, మంతి సందీప్, వాసాల శ్రీనివాస్, ఉమర్, మేకల శ్రీనివాస్, రాకేష్, పందుల శ్రీనివాస్, గోపు మధు, గుడిసె దేవరాజు, కృపాల్, హరీష్ గౌడ్, సాయి, బొల్లం దేవరాజ్, మహమ్మద్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు తరలిన మాల మహానాడు నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30:**జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ల నాయకత్వంలో హైదరాబాద్ బోరబండ లో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశానికి మంచిర్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్ళారు. వీరిలో నక్క శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, పాల్తపు శంకరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బొజ్జ శరత్, రాష్ట్ర నాయకులు నాగుల దుర్గయ్య, జిల్లా కార్యదర్శి శీలం వెంకటేష్, జైపూర్ మండల అధ్యక్షుడు దాసరి రామన్న మందమర్రి పట్టణ అధ్యక్షుడు దాసరి అనిల్ పట్టణ యూత్ అధ్యక్షులు కోక్కల రమేష్ లు ఉన్నారు.

## మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా వీడ్కోలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 30:**మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ు% హెల్త్ ఆఫీసర్గా పనిచేసిన డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి, శనివారం ప్రభుత్వ సేవ నుండి రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతయ్యపల్లి సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది.

వీడ్కోలు సభలో మాట్లాడిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి,

డాక్టర్ గోపిరెడ్డి శోభా రాణి మరియు ఆమె భర్తను పూలమాల మరియు శాలువాతో సన్మానించారు. మల్కాజిగిరి డివిజన్లో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు మరియు పరివేక్షణ చేయడంలో డా శోభా రాణి గారికి విశేష కీర్తి దక్కిందని పేర్కొన్నారు.



దాదాపు 25 సంవత్సరాలపాటు వైద్య మరియు ఆరోగ్యశాఖలో వివిధ హోదాలలో సేవలందించి, సివిల్ అసిస్టెంట్ సర్జన్గా ప్రారంభించి చివరకు డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ు% హెల్త్ ఆఫీసర్ హోదా వరకు ఎదిగారని గుర్తు చేశారు.

దక్షతా శిక్షణలో నైపుణ్యం, అధికారుల%-%సిబ్బంది మార్గదర్శకత్వం వలన, దాదాపు ప్రతి వైద్యాధికారి మరియు నర్సింగ్ సిబ్బంది ఆమె శిక్షణలో భాగం అయ్యారని, వైద్య రంగంలో శిక్షణ మరియు సేవా ప్రామాణికతకు ఒక గొప్ప వారసత్వాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని ప్రసంగించారు.

ఆమె విశేష సేవలకు గుర్తింపుగా, హైదరాబాద్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఉత్తమ వైద్య అధికారి అవార్డు మరియు రూ. 50,000/- నగదు బహుమతి అందుకున్నారు. అంతేకాకుండా, ఉత్తమ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ు% హెల్త్ ఆఫీసర్ అవార్డును రెండుసార్లు అందుకున్నారు అని గుర్తు చేశారు.

అధికారులు, సిబ్బంది ఆమెను సన్మానించి, రిటైర్మెంట్ అనంతర జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ %ు% హెల్త్ ఆఫీసర్ కీసరా డివిజన్ డాక్టర్ సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్లు %-% డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, డాక్టర్ కౌశిక్, ఆఫీస్ సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీమ్, శ్రీమతి మంజులా రెడ్డి (ఎన్హెచ్ఎం) తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేఘా ఉచిత వైద్య శిబిరం. వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 30 ఆగస్టు 2025** వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు – మణికొండ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపాన గల మున్సిపల్ కమ్యూనిటీ హాలు నందు 31 ఆగస్టు 2025 ఆదివారం రోజున ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓ.యు కాలనీ వారి సహకారంతో హైదరాబాద్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన వైద్యుల పర్యవేక్షణలో మరియు వారి సూచనల మేరకు ఉచిత మందులతో పాటు, సంబంధిత ఫైబ్రో స్కాన్, బాడీ మాస్ ఇండెక్స్, డయాబెటిక్ న్యూరో పతి, లిపిడ్ ప్రొఫైల్, టు.డి.ఎకో, ఈ.సి.జీ, హెచ్.బి.ఏ.1.సి, విటమిన్ డి, చెక్కర రక్త పరీక్ష, రక్త పోటు ఆదిగా పరీక్షలు ఉచితముగా సేవలను అందజేస్తూ, మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు సవినయంగా తెలియ పరుస్తూ, ఇట్టి శుభ తరుణంలో సదవకాశాన్ని స్థానిక మణికొండ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజానీకం సద్వినియోగ పరచు కోగలరని విన్నవించు కున్నారు

# భక్తుల మనోభావాలు కాపాడాలి.

## అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే సహించేది లేదు, గడప కిషోర్. విశ్వహిందూ పరిషత్ నాయకుడు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతను దెబ్బతీస్తే తాము సహించబోమని విశ్వహిందూ పరిషత్ నాయకుడు గడప కిషోర్ హెచ్చరించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న పనులు భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన విమర్శించారు. అన్య మతస్తులను కాంట్రాక్టర్ పనులకు పెట్టుకోవడం, పనిచేసే సిబ్బంది చెప్పులు వేసుకుని ఆలయ పరిసరాలలో పని చేయడంపై ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారం పై వెంటనే సమగ్ర విచారణ జరిపి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భీమేశ్వరాయలయంలో కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్ ను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని, లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 30 :** కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆర్థిక సహాయం అదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన లశెట్టి సుజాత అనారోగ్యం కారణంగా గత ఐదు రోజుల క్రితం మరణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందించామని తెలుపారు. ఈ కార్యక్రమంలో ముత్తె నారాయణ,తోట మోహన్,చుంచు నాగేష్,ఆకుల తిరుపతి,ముత్తె శంకరయ్య,లసెట్టి చంద్రయ్య, పేరం లచ్చన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టుకు భారీ వరద

## 7 గేట్లు లేపి కిందికి జలాలను విడుదల చేస్తున్న అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా పుల్కల్ మండలంలో ఉన్నటువంటి బాగా రెడ్డి సింగూరు ప్రాజెక్టుకు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతుంది, దీని పూర్తి సామర్థ్యం 29.917, టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో,19.113, టీఎంసీలు నీరు నిల్వ ఉంది, ప్రాజెక్టులోకి పైనుంచి ఈరోజు ఉదయం 6 గంటల వరకు యావరేజ్ ఇన్ ఫ్లో 60849 క్యూసెక్కులు కాగా యావరేజ్ అవుట్ ఫ్లో,58419, క్యూసెక్కుల నీటిని,(5,6,9,8,10,) గేట్లను 2.00 మీటర్ల వరకు లేపి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు, అయితే ఈరోజు మధ్యాహ్నం 2, గంటలకు మరింత ఎక్కువ 71025, క్యూసెక్కుల ఇన్ఫ్లో రావడంతో మరో రెండు,11,15, గేట్ల ద్వారా 2.50, మీటర్ల వరకు ఎత్తి 70744, క్యూసెక్కుల నీటిని అలాగే జెన్కో ద్వారా 1732, క్యూసెక్కులు, మొత్తం కిందికి 72476, క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నామని,హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి 80,క్యూసెక్కులు, మిషన్ భగీరథకు,70,కుసేక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలియజేస్తున్నారు.

# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణకు చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 :** భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో,మాతా శిశు ఆసుపత్రి,రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డి.సి.పి.ఎ.భాస్కర్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్,ఎ.సి.పి.ప్రకాష్,మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎగువన ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి.,కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో,జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు,పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని,నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి,దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు,నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని,రెవెన్యూ,పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం,సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని,24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## మంచిర్యాల డీసీపీ భాస్కర్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 :** బాధితులు,ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్.,పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీకి పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్,సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని డిసిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు,పెండిరగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు,అనుమానితులు,కేడీ, డిసిలు,మిస్సింగ్,ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన డీసీపీ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు,పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని డీసీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,లక్షెట్టిపేట సిఐ రమణ మూర్తి, ఎస్సై జి సురేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి మార్గం తోనే శాంతి,సౌర భ్రాతృత్వం

## మంచిర్యాల ఆర్ డి ఓ శ్రీనివాస రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 :** భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్ డి ఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ఆర్ డి ఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3000 మందికి అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ...సమాజం లో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం లో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి నీ అభినందించారు. మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ...సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,డైరెక్టర్ లు,సంస్థ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో వందే భారత్ హోల్టింగ్ పై హర్షాతిరేకాలు

### పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30**మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ ట్రైన్ నిలుపుదలకు కృషిచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బండి సదానంద యాదవ్ రఘునాథ్ రెడ్డి ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బండి సదానంద యాదవ్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల మరియు సింగరేణి ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఈరోజు వందే భారత్ ట్రైన్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హోల్టింగ్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపి హోల్టింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. గడ్డం కుటుంబానికి మంచిర్యాల ప్రజలందరూ రుణపడి ఉన్నారని పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ వంశీకృష్ణ సాధించిన విజయానికి గుర్తుగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యాదవ సంఘం జనరల్ సెక్రటరీ నరేష్ యాదవ్ రాగిడి రాంరెడ్డి, రాజన్న, వేణు, సంజీవ్, రాజు, కుమార్, వెంకటరెడ్డి, సిద్దు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్ధారణ ఐతే ఉచిత చికిత్స

### మండల వైద్యాధికారి రాపాక రమేష్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశానుసారం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని దీపక్ నగర్ సబ్ సెంటర్ లోని మందమర్రి మార్కెట్ ప్రాంతంలో మండల వైద్య అధికారి రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంకు హాజరైన రోగులు ప్రజలతో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనం ద్వారా తీసుకెళ్లి పరీక్షల నిమిత్తం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుంది ఈ శిబిరంలో డా. మానస, డా. భవానీ, జిల్లా టి.బి కో ఆర్డినేటర్ సురేందర్, సూపర్వైజర్లు,కళావతి. టిబి సూపర్వైజర్ కుమార్, ఏ.ఎన్.ఎం లు పద్మ, జ్యోతి, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, అలేఖ్య, రేష్మ, ఆర్బిఎస్కే సిబ్బంది డా. పద్మ శ్రీ, అజయ్, ఆశా కార్యకర్తలు సమీంద్ల లక్ష్మి, ఈ. స్వరూప, స్వరూప, సుశీల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ నుండి పేర్లు తొలగించాలి

### ఎంపిడిఓ, తహసీల్దార్ లకు పలు పార్టీల వినతి పత్రం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30:**మందమర్రి పట్టణానికి చెందిన కొందరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు మందమర్రి గ్రామీణ ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేయించుకున్నారనీ వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎంపిడిఓ తహసీల్దార్ లకు కలిసి వినతి పత్రాన్ని అందించారు. అట్టివారి పేర్లను ఓటరు లిస్టు నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నీలయ్య, బిఆర్ఎస్ నాయకులు వేల్పుల రవి, బిజెపి నాయకులు గిర్నాటి జనార్దన్, సిపిఐ నాయకులు కామెర దుర్గారాజ్, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## మందమర్రి ఏరియా జి.ఎం గా ఎన్. రాధాకృష్ణ

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30:**మందమర్రి ఏరియా జి.ఎం గా ఎన్. రాధాకృష్ణ ను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఇక్కడ జి.ఏం గా పనిచేస్తున్న గాజర్ల దేవేందర్ ను మార్కెటింగ్ కు బదులు చేయగా కార్పొరేట్ ఎస్టేట్ లో విధులు నిర్వహిస్తున్న ఎన్. రాధాకృష్ణ ను మందమర్రి ఏరియా నూతన జి.యం గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఓటమి విజయానికి నాందిలాంటిది

### ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30** :ఓటమి విజయానికి నాంది లాంటిదని ఓటమెరుగని జీవితంలో కిక్ ఉండదని ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ అన్నారు. శనివారం మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన మినీ హ్యాండ్ బాల్ బాల బాలికల ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ గెలుపు కోసం సరైన క్రమశిక్షణతో కూడిన సాధన అవసరమని ఆయన అన్నారు.గెలుపుతో గర్వం పెరిగే అవకాశం ఉందని ఓటమితో వచ్చినటువంటి క్రమశిక్షణ పట్టుదల గెలుపు చిరకాలంగా ఉంటుందని కాబట్టి ఓటమితో కుంగిపోకుండా గెలుపు అనే గమ్యస్థానం చేరుకోవడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఇక్కడ ఎంపిక కాబడ్డ మినీ అండర్ 12 ఇయర్స్ బాల బాలికలు ఆదివారం హైదరాబాదు లో జరుగనున్న రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో జిల్లా తరపున పాల్గొంటారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ కోచ్ సునార్కర్ అరవింద్, పీడీ సంతోష్, పి.ఈ.టి. రాధారాణి, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, సంజయ్, రఘు, వర్మ, అమూల్య లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో విష్ణు ప్రతిభ

### -నాలుగు పథకాలు సాధించిన పేగంబరం విష్ణు

### -అభినందించిన ఎస్.ఐ రాజశేఖర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 30:**జాతీయస్థాయిలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు విష్ణు నాలుగు మెడల్స్ ను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్, జీకే జిమ్ కోచ్ యజమానులను మెడల్ సాధించిన పేగంబరం విష్ణు అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.. హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి ఐసిఎన్ బిల్డింగ్ కేటగిరీలలో జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ లో ట్రైన్ అయిన విష్ణు నాలుగు పథకాలను సాధించాడని నేటి యువతకు పేగంబరం విష్ణు మార్గదర్శకుడని అన్నారు యువత ఫిజికల్ ఫిట్నెస్ పై దృష్టి సారించాలని భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పథకాల విజేత విష్ణు మాట్లాడుతూ పట్టణంలోని జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ వలననే ఫిట్నెస్ సాధించి బాడీ బిల్డింగ్ లో పథకాలు సాధించానని అన్నారు. ఈ సందర్భంగా జిమ్ యజమానులను బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ లను ఎస్ఐ తదితరులు అభినందించారు. వినయ్ ని బెల్లంపల్లి ఏసిపి కూడా అభినందించారు.

## రావులపల్లి సమావేశంలోబాల్యం పిల్లల హక్కు

### మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రావుప్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 30( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి /బాల్య వివాహాలు నిర్మూలనకు గ్రామస్తులు అందరూ సహకరించాలని మర్పల్లి ఎస్సై రవూఫ్ సిరిపురం హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారామ గౌడ్ శనివారం మర్పల్లి మండలంలోని రావులపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ చట్టం బాలవిహావాల నిరోధక చట్టం వంటి వాటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు 18 ఏళ్ల లోపు పిల్లలను చదివించాలని వారు సూచించారు పనిలో పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు బాల్యవివాహాల చట్టం గురించి వివరిస్తూ బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు మర్పల్లి ఆర్ ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ వరకట్నం వేధింపులకు గురైన మహిళలకు వరకట్నం వేధింపుల చట్టం ఉందని ఆ చట్టం గురించి మహిళలు తెలుసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్ ప్రజలు యువకులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

# ఖైరతాబాద్ గణేశుడినీ దర్శించుకున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ దంపతులు





**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఆగస్టు 30, 2025:
ఖైరతాబాద్ గణేశుడినీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్
దంపతులు శనివారం దర్శించుకున్నారు.

69 అడుగులతో నిర్మించిన శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతికి ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక లు సంయుక్తంగా పూజలు నిర్వహించారు.

అనంతరం ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడి వద్ద బారికేడ్లు, క్యూలైన్ లు,భద్రతా ఏర్పాట్లను కమిషనర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు.

రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు మహాగణపతిని దర్శించుకునేందుకు వస్తున్నందున దర్శనం సజావుగా ,వేగంగా జరిగేలా చూడాలని నిర్వాహకులను, అధికారులకు సూచించారు.

## యువత,అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్ ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ఆగస్టు 30 :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ,టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "సామాజిక ఆవిష్కరణలు - సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని,ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18- 35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలి :జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా, ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలి :జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్**

**నగరంలో నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో కమిషనర్ పరిశీలిన**

**నిమజ్జన పాయింట్ లలో భద్రతా, శుభ్రత, స్మూత్ నిమజ్జన విధానాలపై అధికారులతో కమిషనర్ క్షేత్ర సమీక్ష**

**గ్రేటర్ లో నిమజ్జనానికి సర్వం సన్నద్ధం**



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఆగస్టు 30, 2025:గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సురక్షితంగా,ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా చూడాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు సూచించారు.

శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ , అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, సంబంధిత ప్రభుత్వ శాఖలు, విభాగాల అధికారులతో కలిసి సనత్‌నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద తవ్విన కుంట, నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా బేబీ పాండ్, అమీర్‌పేట్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పోర్టబుల్ పాండ్లను వాటి నాణ్యత ను ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా, శుభ్రత, స్మూత్ నిమజ్జన విధానాలను సమీక్షించారు. నిర్వహకులు, కమ్యూనిటీ నాయకులు, భద్రతా ఏజెన్సీ ల మధ్య సమన్వయం ను కమిషనర్ సమీక్షించారు.

బారికేడింగ్,లైటింగ్, క్యూ లైన్ లు, కంట్రోల్ రూం ఏర్పాట్లను పరిశీలించి నిమజ్జనం సజావుగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ**

భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనం జరగాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశాలపై బహుముఖ వ్యూహంతో ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

ప్రధాన నీటి వనరుల పై ఒత్తిడి తగ్గేలా చూడడం, ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసే ఉద్దేశ్యంతో భక్తులకు అందుబాటులో ఉండేలా నగరవ్యాప్తంగా 72 కృత్రిమ నిమజ్జన పాయింట్లు సిద్ధం చేశామన్నారు.

గణేష్ ఉత్సవాలు, నిమజ్జన పాయింట్ లలో 56,187 తాత్కాలిక లైట్లు, 309 మొబైల్ టాయిలెట్లు, బారికేడింగ్, త్రాగునీటి సదుపాయం, మైక్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

ప్రతిమల నిమజ్జనం వేగంగా, స్మూత్ గా జరిగేలా చూసేందుకు
134 స్టాటిక్ క్రేన్లు, అదనంగా 269 మొబైల్ క్రేన్లు వినియోగిస్తున్నామని చెప్పారు. 160 గణేష్ అసిస్టెన్స్ టీంలు (%+ూు%) పనిచేస్తున్నాయి.

**స్వచ్ఛత కు ప్రాధాన్యం**

14,486 శానిటేషన్ సిబ్బంది, 160 గణేశ యాక్షన్ టీమ్‌లు మూడు షిఫ్ట్ లలో నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తున్నారనీ కమిషనర్ చెప్పారు.



గణేష్ మండపాల వద్ద వ్యర్థాల సేకరణకు 5 లక్షల ట్రాష్ బ్యాగులు పంపిణీ చేశారు. అదనంగా 2,000 స్వీపర్లు, 102 మినీ టిప్పర్లు, 125 జేసీబీలు, 30 స్వీపింగ్ మెషిన్లు నిమజ్జన దినాన చెత్త తొలగింపులో పాల్గొంటాయన్నారు..

ప్రత్యేక శుభ్రతా డ్రైవ్‌లో 1,400 మెట్రిక్ టన్నుల చెత్త, శిథిలాలు తొలగింపు చేశామని తెలిపారు.

839 కి.మీ. మేర రహదారులు, అంతర్గత రోడ్ల కు అర వైపుల చెట్ల కొమ్మల కత్తిరింపు చేశామన్నారు.

**ఎకో ఫ్రెండ్లీ విధానంలో వేడుకలు జీహెచ్ఎంసీ ప్రోత్సాహం**

వేడుకలను పర్యావరణహితంగా జరుపుకునేలా జీహెచ్ఎంసీ ప్రోత్సాహం అందిస్తుందనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. ఈ వేడుకల్లో 2 లక్షల వినాయక మట్టి ప్రతిమలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తో కలిసి జీహెచ్ఎంసీ భక్తులకు పంపిణీ చేసిందన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా నగర వ్యాప్తంగా మొత్తం 74 కృత్రిమ నిమజ్జన కొలనులను ఏర్పాటు చేసిందన్నారు. వీటిలో 28 పోర్టబుల్ పాండ్స్, 21 ఎక్స్కవేషన్ పాండ్ లు, 28 బేబీ పాండ్ లు ఉన్నాయన్నారు.

**ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం**

56 వేల ఇళ్లలో యాంటీ లార్వల్ ఆపరేషన్లు పూర్తి చేశామని, వైద్యారోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వ్యర్థాలు పేరుకునే ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచినట్లు కమిషనర్ చెప్పారు.

**వేడుకలు సాఫీగా,సజావుగా జరిగేలా రోజువారీ సమీక్షలు:**

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో భక్తి భావం పెంపొందించేలా జరిగేందుకు
ప్రతి రోజు క్షేత్రస్థాయి పరిశీలనలు, అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు . రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయని కమిషనర్ వివరించారు. పోలీసులతో కలిసి కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, నిమజ్జనం సజావుగా సాగేందుకు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

**10,300 కు పైగా గుంతల పూడ్చివేత**

రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఊరేగింపు జరిగే మార్గాల తో పాటు నగరంలో 10,300 కు పైగా గుంతలను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం పూడ్చివేసిందన్నారు. రోడ్డు మరమ్మతులు కూడా పూర్తి చేసిందనీ చెప్పారు.

గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా గణేశ్ నిమజ్జనం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.

**ప్రజలు, భక్తులు సహకరించాలి**

గణేష్ నిమజ్జనం ఆధ్యాత్మిక వాతావరణంలో సజావుగా, సురక్షితంగా
జరిగేలా చూసేందుకు జీహెచ్ఎంసీ విస్తృత ఏర్పాట్లు చేస్తుంది.

పర్యావరణ హిత సదుపాయాలను వినియోగించుకోవాలని, అధికారులు చేస్తున్న కృషికి సహకరించాలని నగర ప్రజలు, భక్తులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఎస్పీ చే కెరియర్ చార్ట్ ఆవిష్కరణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** విద్యార్థుల భవిష్యత్తు దిశను స్పష్టంగా చూపించేందుకు రూపొందించిన కెరియర్ చార్ట్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆవిష్కరించారు. వేములవాడ పట్టణానికి చెందిన వీ డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దండు వినోద్ మరియు కార్యదర్శి అమరగొండ అజయ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఈ కెరియర్ చార్ట్ రూపొందించబడింది.

ఈ చార్ట్ లో పదవ తరగతి నుండి మాస్టర్స్ డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు ఎలాంటి కోర్సులు ఎంచు కోవచ్చు, కేవలం ఎంపీసీ, బైపిసి, సీఈసీ కోర్సులు మాత్రమే కాకుండా ఇంటర్మీడియట్లో ఏ కోర్సు తీసుకుంటే డిగ్రీ, మాస్టర్స్ లో ఎలాంటి కోర్సులు చదివే అవకాశం ఉంటుందో, అలాగే పదవ, ఇంటర్, డిగ్రీ పూర్తయ్యాక ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయో అనే వివరాలు సమగ్రంగా పొందుపరచబడ్డాయి. ఈ వివరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి రూపొందించిన ఈ చార్ట్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. విద్యార్థులు అందరికీ చేర విధంగా కృషి చేయాలని వీ డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దండు వినోద్ ను కోరారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com